News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :257 | ఖమ్మం | సోమవారం అక్టోబర్ 27, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## జూబ్లీహిల్స్ బైపోల్ ప్రచారానికి సీఎం రేవంత్ .. షెడ్యూల్ ఇదే...



:జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారానికి సీఎం రేవంత్ రెడ్డి రంగంలోకి దిగను న్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రెండు విడుతలుగా రేవంత్ ప్రచారం చేయనున్నారు. మొదటి విడుతలో అక్టోబర్ 30, 31న నాలుగు డివిజన్లలో రేవంత్ ప్రచారం చేయనున్నారు. రెండో విడతలో నవంబర్ 4, 5 తేదీల్లో రోడ్ షోలు నిర్వహించనున్నారు.

వివరాలు 2లో..

## ప్రతినెలా ఒక యుద్ధం ఆపుతా ట్రంప్



థాయ్‌లాండ్, కంబోడియా దేశాల నాయకులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సమక్షంలో కాల్పుల విరమణ ఒప్పందంపై సంతకాలు చేశారు. డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ తన పాలనలో కేవలం 8 నెలల్లో 8 యుద్ధాలను ముగించామని, త్వరలో పాకిస్తాన్–ఆఫ్ఘనిస్తాన్ ఘర్షణను కూడా పరిష్కరిస్తామని ప్రకటించారు. ఇది తమ ప్రభుత్వం కేవలం 8 నెలల్లో ముగించిన 8 యుద్ధాల్లో ఒకటని వెల్లడించారు. అంటే సగటున ప్రతి నెలా ఓ యుద్ధాన్ని ఆపినట్లు లెక్క అని

వివరాలు 2లో..

## వైకాపా పార్టీనా..? నేరాలకు అలవాటుపడ్డ ముఠానా?

### మండిపడ్డ మంత్రి నారా లోకేశ్



వైకాపా పార్టీనా..? లేకపోతే నేరాలు చేయడానికి అలవాటు పడ్డ ముఠానా? అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. పక్క రాష్ట్రంలోని ఓ గురుకుల పాఠశాలలో 2023 నాటి వీడియోను ఇప్పుడు అరకులో జరిగినట్లు ఒక కథనం రాసి వైకాపా అనుబంధ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తప్పుడు ప్రచారాలతో రాజకీయం చేద్దామనుకుంటున్న 'బ్లూ బ్యాచ్' సమాజానికి ప్రమాదకరమని ఆదివారం ఎక్స్‌లో దుయ్యబట్టారు. "ఈ వార్త, వీడియోపై రాష్ట్ర ప్రభుత్వం తరపున ఫ్యాక్ట్ చెక్‌లో సంపూర్ణ వివరాలు అందించాం. కొద్దిరోజులు

వివరాలు 2లో..






# గుర్తుల పరేషాన్

### జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అభ్యర్థులకు సింబల్స్ కేటాయించిన ఎన్నికల కమిషన్

- ఇండిపెండెంట్లకు చపాతీ మేకర్, రోడ్ రోలర్ సింబల్స్
- బ్యాలెట్ యూనిట్‌లో క్యాండిడేట్ల కలర్ ఫొటోలు ప్రింట్
- **ఈసీ నిర్ణయంతో బీఆర్ఎస్‌కు కొత్త టెన్షన్**
- కారును పోలిన గుర్తులతో గులాబీ పార్టీలో గుబులు
- **ఎన్నికల బరిలో 58 మంది**
- నవంబర్ 11న పోలింగ్.. 14న ఫలితాలు

వివరాలు 2లో..

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు సర్వం సిద్ధమైంది. అన్ని ప్రధాన పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నా యి. ప్రజా ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పథకాలే తమని గెలిపిస్తాయని అధికార కాంగ్రెస్ భావిస్తుండగా...సీట్ల సంఖ్య పెంచుకోవాలని బీజేపీ యోచిస్తోంది. ఇక ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి.. సిట్టింగ్ స్థానాన్ని పదిలంగా కాపాడుకోవడంతోపాటు.. రాష్ట్రంలో తిరిగి పుంజుకోవాలని బీఆర్ఎస్ వ్యూహాలు రచిస్తోంది. ఇక గులాబీ బాస్ కేసీఆర్ ప్రస్తుతం నియోజకవర్గంలో నెలకొన్న పరిణా మాలు, చేరికలు,ప్రచార శైలిపై నేతలకు దిశానిర్దేశం చేస్తున్నారు.

## కొందరు ఎమ్మెల్యేలకూ డీసీసీ పీఠాలు

- కొన్ని చోట్ల కార్పొరేషన్ ఛైర్మన్లకూ ఇచ్చే అవకాశం
- అత్యధికంగా కొత్త తరానికే పగ్గాలు
- జూబ్లీహిల్స్‌లో మంచి మెజార్టీతో గెలుస్తాం
- 'మంత్రుల పంచాయితీ'పై కేసీ.. సీఎంను అడిగారేమో తెలియదు..
- కవిత పూర్తి నిజాలు చెప్పాలి.. ఆమె ఎవరో వదిలిన బాణం కావచ్చు
- దిల్లీలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వ్యాఖ్యలు



"జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ మంచి మెజార్టీతో గెలుస్తుంది. ఆ నియోజకవర్గంలో 70% ప్రాంతంలో మురికివాడలు, మధ్యతరగతి ఆవాసాలే ఉన్నాయి. అక్కడి ప్రజలంతా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందుతున్నారు. మా అభ్యర్థి నవీన్‌యాదవ్‌కు 15 ఏళ్లుగా ప్రజలతో సత్సంబంధాలున్నాయి. కాంగ్రెస్‌ను బలపరిస్తే ప్రజలకు సంక్షేమం సంపూర్ణంగా అందుతుంది" అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. డీసీసీ అధ్యక్షుల ఎంపికపై చర్చించేందుకు దిల్లీకొచ్చిన ఆయన ఆదివారం తెలంగాణభవన్‌లో విలేకర్లతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ వివిధ అంశాలపై స్పందించారు. ఆ వివరాలు ఇలా... ఎమ్మెల్యేలకు డీసీసీ.. జోడు పదవుల కిందికి రాదు.."ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తన

వివరాలు 2లో..

## పవన్ కళ్యాణ్ అపాయింట్మెంట్ ఇవ్వండి వైసీపీ మాజీ ఎమ్మెల్యే



భీమవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హాట్ కామెంట్స్ చేశారు. భీమవరం నియోజకవర్గం రాష్ట్ర వ్యాప్తంగా పేకాటలో చర్చనీయాంశం అయ్యిందన్న గ్రంధి. దీని పై పవన్ కళ్యాణ్ స్పందించడం హర్షనీయమన్నారు. పవన్ కళ్యాణ్ మిమ్మల్ని కలిసి అన్నీ చెప్పాలని ఉంది. నాకు అపాయింట్మెంట్ ఇస్తారో లేదో తెలియదు అని గ్రంధి శ్రీనివాస్ ఆదివారం భీమవరంలో మీడియా ముఖంగా కోరారు. 2019 ఎన్నికల్లో గ్రంధి శ్రీనివాస్ వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి జనసేనాని పవన్ కళ్యాణ్ పై విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇక, భీమవరంలో జరుగుతున్న పలు అంశాల పైనా గ్రంధి స్పందించారు. 14 నెలలుగా క్లబ్ నుంచి డబ్బు వసూలు చేస్తున్న వాళ్లు రెండు నెలలుగా ఆదాయం రాకపోవడంతో పోలీసు అధికారిని టార్గెట్ చేశారని చెప్పారు. సదరు పోలీస్ అధికారి మీద పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదు చేయడం చాలా

వివరాలు 2లో..



## బీఆర్ఎస్ చరిత్ర ఈ ఉప ఎన్నికతో ముగిసిపోతుంది

- జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో బీఆర్ఎస్ రాజకీయ సమాధి తప్పదన్న మంత్రి తుమ్మల
- గత బీఆర్ఎస్ పాలన మొత్తం అవినీతి, విధ్వంసమేనని విమర్శ
- హైదరాబాద్‌ను 'మినీ ఇండియా'గా మార్చడమే సీఎం రేవంత్ లక్ష్యమని వెల్లడి
- కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం
- నవీన్ గెలిస్తేనే జూబ్లీహిల్స్ అభివృద్ధి సాధ్యమని వ్యాఖ్య
- నవంబర్ 11న పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు

వివరాలు 2లో..

## బీహార్ రాజకీయాల్లో ముఖ్యమంతి అభ్యర్థుల ఖరారు



బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యం సీఎం అభ్యర్థి విషయంలో నెలకొన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. మహాఘట్ బంధన్(ఆర్జేడీ, కాంగ్రెస్ కూటమి) తమ సీఎం అభ్యర్థిగా యువ నాయకుడు

వివరాలు 2లో..

## కొమురం భీమ్ చరిత్ర తెలుసుకోండి.. మన్ కీ బాత్ లో యువతకు ప్రధాని మోదీ పిలుపు



ఆదివాసీ పోరా ట యోధుడు కొమురం భీమ్ పై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపిం చారు. 'బ్రిటి షర్ల దోపిడీ, నిజాం దురాగతాలు పెరిగిపోయిన సమయంలో 20 ఏండ్ల యువకుడుఎదురు నిలబడ్డాడు. తన పోరాటంలో

వివరాలు 2లో..

## ఇంకెవరి దగ్గర ఈ క్షిపణి లేదు... విజయవంతంగా పరీక్షించాం

### పుతిన్ సంచలన ప్రకటన



- రష్యా 'బురవెస్ట్నిక్' అణుశక్తి క్షిపణి పరీక్ష విజయవంతం
- ఎలాంటి రక్షణ కవచాన్నైనా ఛేదించగలదని పుతిన్ ప్రకటన
- ఈ క్షిపణిని త్వరలో మోహరిస్తామని వెల్లడి
- పరీక్షలో 14,000 కిలోమీటర్లు ప్రయాణించిన క్షిపణి
- ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమ దేశాలకు బలమైన సంకేతం
- ఇది ప్రపంచంలో మరెక్కడా లేని ప్రత్యేక ఆయుధమన్న పుతిన్

ఉక్రెయిన్ యుద్ధం విషయంలో పశ్చిమ దేశాల నుంచి తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన ప్రకటన చేశారు. అణుశక్తితో పనిచేసే 'బురవెస్ట్నిక్' క్రూయిజ్ క్షిపణిని రష్యా విజయవంతంగా పరీక్షించినట్లు ఆదివారం వెల్లడించారు. ప్రపంచంలోని ఏ రక్షణ వ్యవస్థనైనా ఛేదించగల ఈ అస్త్రం త్వరలో సైనిక

వివరాలు 2లో..

## నక్సల్ ఉద్యమానికి మరో ఎదురుదెబ్బ... లొంగిపోయిన 21 మంది మావోయిస్టులు



- దేశంలో మావోయిజం అంతం అవుతోందన్న ప్రధాని మోదీ
- అదే రోజు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయిన 21 మంది మావోయిస్టులు
- లొంగిపోయిన వారిలో కీలక డివిజన్ కమిటీ సభ్యులు
- ఏకే-47 సహా 18 అత్యాధునిక ఆయుధాల అప్పగింత
- ప్రభుత్వ 'పూనా మర్గం' పునరావాస విధానం సత్ఫలితాలు
- 2026 నాటికి నక్సల్ రహిత రాష్ట్రమే లక్ష్యమన్న సీఎం

వివరాలు 2లో..

# నక్సల్ ఉద్యమానికి మరో ఎదురుదెబ్బ... లొంగిపోయిన 21 మంది మావోయిస్టులు

దేశంలో మావోయిజం ముగింపు దశకు చేరుకుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' 127వ ఎపిసోడ్‌లో వ్యాఖ్యానించిన రోజే, ఛత్తీస్‌గఢ్‌లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. కంకేర్ జిల్లాలోని అంతాగఢ్‌లో 21 మంది కీలక మావోయిస్టులు ఆదివారం పోలీసుల ఎదుట లొంగిపోయారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'పూనా మర్ఘం' పునరావాస విధానం సత్ఫలితాలు ఇస్తుండటంతో ఈ లొంగుబాట్లు పెరుగుతున్నాయి.

లొంగిపోయిన వారిలో నలుగురు డివిజన్ వైస్ కమిటీ సభ్యులు (డీవీసీఎం), తొమ్మిది మంది ఏరియా కమిటీ సభ్యులు (ఏసీఎం), ఎనిమిది మంది పార్టీ సభ్యులు ఉన్నారు. వీరిలో 13 మంది మహిళలు ఉండటం గమనార్హం. కేశ్‌కల్ డివిజన్‌లో కీలకమైన డివిజన్ కమిటీ కార్యదర్శి ముఖేష్ కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు. వీరంతా ఏళ్లుగా అంతాగఢ్ ప్రాంతంలో హింసాత్మక ఘటనలకు పాల్పడుతూ క్రియాశీలంగా ఉన్నారు.

ఆదివారం ఉదయం బఱ్రెబెడ గ్రామం నుంచి పోలీసుల బృందం వీరిని స్థానిక క్యాంపునకు తీసుకొచ్చింది. వీరు తమ వెంట ఏకే-47 రైఫిళ్లు మూడు, సెల్ఫ్-లోడింగ్ రైఫిల్స్ (ఎస్ఎల్ఆర్) నాలుగు, రెండు ఇన్సాస్ రైఫిల్స్, ఆరు .303 రైఫిల్స్‌తో పాటు మొత్తం 18 అత్యాధునిక ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. వీటి విలువ బ్లాక్ మార్కెట్‌లో రూ. 10 లక్షలకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు. సరిగ్గా ఒకరోజు ముందే కమ్టేడా క్యాంపులో 50 మంది నక్సలైట్లు లొంగిపోవడం గమనార్హం.

ఈ పరిణామంపై రాష్ట్ర ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. ""పూనా మర్ఘం - పునరుజ్జీవనానికి పునరావాసం' కార్యక్రమం బస్తర్‌లో మావోయిస్టుల ప్రజా వ్యతిరేక సిద్ధాంతాన్ని కూల్చివేసి, శాంతి, అభివృద్ధికి కొత్త శకాన్ని ప్రారంభించింది. మావోయిస్టుల తప్పుడు వాగ్దానాలతో దారితప్పిన యువత ఇప్పుడు అభివృద్ధి బాట పడుతున్నారు. తుపాకులు వీడి అభివృద్ధి వైపు రావడం గొప్ప మార్పు" అని ఆయన పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికత, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యూహాత్మక మార్గదర్శకత్వంతోనే ఈ మార్పు సాధ్యమైందని సీఎం తెలిపారు. బస్తర్ ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందని, మావోయిస్టుల ప్రభావం బలహీనపడిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 'డబుల్ ఇంజిన్' కృషితో 2026 మార్చి 31 నాటికి దేశాన్ని నక్సల్ రహితంగా మార్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.ఛత్తీస్‌గఢ్ పోలీసుల గణాంకాల ప్రకారం, ఈ ఏడాది జనవరి 2025 నుంచి ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 1,200 మందికి పైగా మావోయిస్టులు లొంగిపోయారు. 900కు పైగా ఆయుధాలను అప్పగించారు. మావోయిస్టు సిద్ధాంతాలపై విరక్తి, పెరిగిన భద్రతా బలగాల పట్టు కారణంగానే లొంగుబాట్లు పెరిగాయని అధికారులు విశ్లేషిస్తున్నారు. లొంగిపోయిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, వృత్తి శిక్షణ ఇచ్చి పునరావాసం కల్పించే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది.

## కొందరు ఎమ్మెల్యేలకూ డీసీసీ పీఠాలు

మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గంలో జాబ్‌మేళా కారణంగా.. డీసీసీలపై ఏఐసీసీ నాయకులతో సమావేశానికి రాలేకపోయారు. ఆయన తన అభిప్రాయాన్ని ప్రత్యేకంగా అధిష్ఠానానికి పంపుతారు. ఏఐసీసీ మార్గదర్శకాల ప్రకారం 50%కి పైగా పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కుతాయి. ఇందులో అత్యధికంగా కొత్త తరం నాయకులే వస్తారు. కొన్నిచోట్ల ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లనూ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సతీమణి, ఎమ్మెల్యే పద్మావతి డీసీసీ పదవికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. ఇలాంటి పేర్లపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది. వారిద్దరూ 30 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నందున ఒకే కుటుంబానికి రెండు పదవులన్న సిద్ధాంతం వర్తించదు. కోమటిరెడ్డి సోదరులు కూడా అంతే. ఎమ్మెల్యేలకు డీసీసీ ఇవ్వడం.. జోడు పదవుల కిందికి రాదు. ప్రస్తుతం ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేల పేర్లు డీసీసీలకు పరిగణనలో ఉన్నాయి. బీసీలకు మేం పార్టీపరంగా 42% సీట్లు ఇచ్చినా.. ప్రత్యర్థి పార్టీలు ఇవ్వకపోతే దానికి విలువ ఉండదు. అందుకే రిజర్వేషన్లకు చట్టబద్ధత కోసం పోరాడుతున్నాం. మధ్యప్రదేశ్‌లో 72% రిజర్వేషన్లు అమలు చేస్తామంటున్న భాజపా.. రాష్ట్రంలో ఎందుకు అడ్డుపడుతోందో తెలియదు.

**అందరం హైకమాండ్ రాడార్‌లో ఉన్నాం..**

మంత్రుల పంచాయితీ గురించి కేసీ వేణుగోపాల్.. సీఎంను అడిగారేమో నాకు తెలియదు. కొండా సురేఖ కుమార్తె కులాల గురించి మాట్లాడటం సరికాదు. ఆమె మాటలను పట్టుకుని కేటీఆర్, హరీశ్‌రావు మా పార్టీని నోటికొచ్చినట్లు విమర్శించారు. పోలీసులు సుమంత్ అనే వ్యక్తిని వెతికే క్రమంలో కమ్యూనికేషన్ గ్యాప్ కారణంగానే అక్కడికి వెళ్లారు తప్ప.. మంత్రి సురేఖ ఇంటిని లక్ష్యంగా చేసుకోలేదు. అది మంత్రి అధికార నివాసం కాదు. ఈ వివాదంపై అధిష్ఠానానికి వివరణ పంపాం. నాతో సహా అందరూ హైకమాండ్ రాడార్‌లో ఉన్నారు. ఎవరు తప్పు చేసినా చర్యలుంటాయి.

**మెట్రోను పట్టించుకోని కిషన్‌రెడ్డి, సంజయ్**

మతపరమైన వివాదాలతో తప్ప.. సొంతంగా చేసిన పనులు చెప్పి ఓట్లు అడిగే సత్తా భాజపాకు లేదు. మెట్రో రైలు ప్రాజెక్టు హైదరాబాద్‌కు ఎంతో అవసరమైనా కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ దాని గురించి మాట్లాడటం లేదు. తమిళనాడులో రాష్ట్ర సమస్యలపై అన్ని పార్టీలూ ఒక్కటై పోరాడుతున్నాయి. కానీ మన దగ్గర అలాంటి ధ్యాస లేదు. గుజరాత్‌లోని భాజపా ప్రభుత్వం సబర్మతి ఆధునికీకరణలో ఇళ్లు కోల్పోయిన వారికి ఎలాంటి పునరావాసం కల్పించలేదు. కానీ మేం మూసీ ఆధునికీకరణలో నిర్వాసితులయ్యే వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వడానికి సిద్ధమయ్యాం. దీనికి కేంద్రం రూపాయి కూడా ఇవ్వడం లేదు.మద్యం హోలోగ్రామ్‌కి సంబంధించి 2017 నుంచి ఒకే కాంట్రాక్టర్ ఎలా కొనసాగుతున్నారో ఐఏఎస్ అధికారి రిజ్వీ సమాధానం చెప్పాలి. నిబంధనల ప్రకారం మంత్రి లేఖ రాసినప్పుడు అధికారి సమాధానం చెప్పాల్సిందే. రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసీఆర్ అప్పట్లో అంత ఉదాసీనంగా మాట్లాడకపోయి ఉంటే బనకచర్ల జీవోనే వచ్చేది కాదు. ఎమ్మెల్సీ కవిత పాదయాత్ర చేస్తే స్వాగతిస్తాం. భారాస పాలనలో జరిగిన అన్యాయాలపై ఆమె సగం సగం కాకుండా పూర్తి నిజాలు చెప్పాలి. ఆమె కూడా ఎవరో వదిలిన బాణం కావొచ్చని నా అనుమానం" అని మహేశ్‌గౌడ్ అన్నారు.

## జూబ్లీహిల్స్ బైపోల్ ప్రచారానికి సీఎం రేవంత్ .. షెడ్యూల్ ఇదే...

- మొదటి పేజి తరువాయి

రేవంత్ తో పాటు పలువురు సినీ ప్రముఖులు కూడా కాంగ్రెస్ కు మద్దతుగా ప్రచారం చేయనున్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇప్పటికే మంత్రులు, ఎమ్మెల్యేలు విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. ఇపుడు రేవంత్ ప్రచారం చేయడానికి రెడీ అవుతున్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లు కవర్ అయ్యేలా రేవంత్ షెడ్యూల్ ఖరారు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక బరిలో కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత, బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి బరిలో ఉన్నారు. మొత్తం ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు ఉన్నారు. ఈ సారి ఎన్నికల బ్యాలెట్ యూనిట్లలో అభ్యర్థుల కలర్ ఫోటోలను ప్రింట్ చేయనుంది ఈసీ. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా.. 14న కౌంటింగ్ జరగనుంది.

# జూబ్లీహిల్స్ లో గుర్తుల పరేషాన్..

మరోవైపు ప్రధాన పార్టీల అభ్యర్థులకు గుర్తులు గుబులు పుట్టిస్తున్నాయి. తమ పార్టీ గుర్తును పోలిన గుర్తులు పలు పార్టీలు, స్వతంత్ర అభ్య ర్థులకు కేటాయించడంతో ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ ఈ విషయంలో మాత్రం తెగ టెన్షన్ పడుతోంది. ఎన్నికలు జరిగిన ప్రతిసారీ గులాబీ దళంలో ఇదే భయం కనిపిస్తోం ది. తాజాగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేస్తున్న రిజిస్టర్ పార్టీల, స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ గుర్తులు కేటాయించింది. రిజిస్టర్డ్ పార్టీల అభ్యర్థు లకు చపాతీ మేకర్, రోడ్ రోలర్ సింబల్స్ కేటాయించారు. అంబేద్కర్ నేషనల్ పార్టీ అభ్యర్థి చేపూరి రాజుకి రోడ్ రోలర్, అల యన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీకి చెందిన అంబోజు బుద్ధయ్యకి చపాతీ మేకర్ గుర్తును కేటాయించారు. గతంలో ఈ సింబల్స్ తొలగించాలని ఎన్నికల కమిషన్కు బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది. కారు గుర్తుకు దగ్గరగా ఉండటంతో సింబల్స్ గుర్తింపులో ఓటర్లు కన్ఫ్యూజ్ అవుతున్నా రని ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల మాజీ మంత్రి కేటీఆర్ ఢిల్లీ వెళ్లి కేంద్ర ఎన్ని కల సంఘానికి ఇదే విషయంపై ఫిర్యాదు.కూడా చేశారు.. ఇక ఈ ఉప ఎన్నికల్లో బ్యాలెట్ యూనిట్ లో అభ్యర్థుల కలర్ ఫొటోలు ప్రింట్ చేయనుంది ఈసీ.. ఇది బీఆర్ఎస్కు పెద్ద దెబ్బగా భావిస్తున్నా రు. కాగా, బ్యాలెట్ పేపర్ లో మొదటిస్థానం బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి (కమలం), రెండో స్థానం కాంగ్రెస్ క్యాం డిడేట్ నవీన్ యాదవ్ (హస్తం, మూడో స్థానం బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీ తగోపీనాథ్ (కారు)కు కేటాయించారు. ఇక 5వ నంబర్ లో తెలుగు రాజ్యాధికార సమితీ పార్టీ అభ్యర్థికి సోప్ డిష్, 9వ నంబర్లో అలయన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీకి చెందిన అంబోజు బుద్ధ య్యకి చపాతీ మేకర్, 13వ నంబర్లో అంబేద్కర్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి చేపూరి రోడ్డు రోలర్ అలాట్ చేశారు.

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక బరిలో అభ్యర్థుల తుది జాబితా ఇప్పటికే ఖరారైంది. నవంబర్ 11న పోలింగ్ జరిగే ఎలక్షన్లో 58 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నట్లుగా ఈసీ ప్రకటించింది. మొత్తం 211 మంది నామినేషన్లు వేయగా 81 మంది అభ్యర్థులు అర్హత పొందారు. వారిలో మొత్తం 23 మంది నామినేషన్లను విత్‌డ్రా చేసుకోగా.. 58 మంది బరిలో నిలిచారు. అయితే, ఇంత మంది పోటీ చేయడం జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇక 2009 ఎన్నికల్లో 13 మంది, 2014 ఎన్నికల్లో 21 మంది, 2018 ఎన్నికల్లో 18 మంది పోటీపడగా.. 2023లో జరిగిన ఎన్నికల్లో 19 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. వారిలో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. అయితే, ఆయన మరణంతో ఉప ఎన్నిక రావడంతో ఈ సారి పోటీలో ప్రధాన పార్టీలతోపాటు పెద్ద సంఖ్యలో స్వతంత్రులు, విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు బరిలోకి దిగారు.

# బీఆర్ఎస్ చరిత్ర ఈ ఉప ఎన్నికతో ముగిసిపోతుంది

జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరగబోయే ఉపఎన్నికతో బీఆర్ఎస్ కథకు చరమగీతం పాడబోతున్నామని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యా నించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చారిత్రక తీర్పు ఇచ్చి,

బీఆర్ఎస్‌ను రాజకీయంగా సమాధి చేయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం నాడు జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా వెంగళరావునగర్ డివిజన్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా విధ్వంసానికి గురైందని ఆరోపించారు. "బీఆర్ఎస్ పాలన అంటేనే అవినీతి, అణచివేత. ఇప్పుడు ఆ పార్టీకి శాశ్వతంగా ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది. ఈ ఉపఎన్నికలో బీఆర్ఎస్‌ను పూర్తిగా తిప్పికొట్టాలి" అని ఆయన కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరాన్ని ఒక 'మినీ ఇండియా'గా తీర్చిదిద్దేందుకు అద్భుతమైన దార్శనికతతో పనిచేస్తున్నారని తుమ్మల ప్రశంసించారు. జూబ్లీహిల్స్ ఓటర్లు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వానికి మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఈ ప్రగతిని చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి" అని అన్నారు.కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ స్థానికుడు కావడంతో ప్రజల

సమస్యలపై పూర్తి అవగాహన ఉందని మంత్రి తుమ్మల తెలిపారు.ంనవీన్ యాదవ్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలో రోడ్లు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఆయన గెలుపుతో ఈ ప్రాంత అభివృద్ధి వేగవంతం అవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కాగా, జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు నవంబరు 11న పోలింగ్ జరగనుండగా, నవంబరు 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# బీహార్ రాజకీయాల్లో ముఖ్యమంతి అభ్యర్థుల ఖరారు

మొదటి పేజీ తరువాయి

తేజస్వి యాదవ్ ను ప్రకటించిన వెంటనే. అధికార కూటమి నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్(ఎన్డిఏ) కూడా తమ నాయకుడిగా ప్రస్తుత సీఎం నితీష్ కుమార్ పేరును ఖరారు చేసింది. ఎన్డీయేకు మెజారిటీ లభిస్తే నితీష్ కుమారే తదుపరి ముఖ్యమంత్రి అవతారని బీజేపీ స్పష్టం చేసింది. గందరగోళానికి తెరదించిన బీజేపీ బీహార్ ఎన్నికల్లో సీఎం అభ్యర్థిత్వం పై బీజేపీ మొదట్లో స్పష్టమైన వైఖరి ప్రకటించ కపోవడం అనేక ఊహాగానాలకు దారితీసింది. ఎన్డీయే పదే పదే నితీష్ కుమార్ నాయకత్వం లోనే ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని చెబుతున్నప్పటికీ గెలిచిన తర్వాత తదుపరి ముఖ్యమంత్రి ఎవరు అనే విషయంలో గందరగోళం ఉంది. దీనికి ప్రధాన కారణం కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎన్నికల తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలు తమ సీఎంను ఎన్నుకుంటారు అని చెప్పడమే. ఈ ప్రకటన నితీష్ కుమార్ ప్రాధాన్యతను తగ్గిస్తున్నట్లుగా కనిపించింది. మహాఘట్ బంధన్ దీన్ని ఓ ఆయుధంగా మలుచుకుంది. తమ ప్రతి ఎన్నికల ప్రచార సభలోనూ ఎన్డీయేలో సీఎం అభ్యర్థి ఎవరో బీజేపీ ఎందుకు స్పష్టంగా చెప్పడం లేదు?, అమిత్ షా ప్రకటన పై నితీష్ మౌనం ఎందుకు?, అంటూ నిలదీయడం మొదలు పెట్టింది. ఈ రాజకీయ ఒత్తిడిని ఎదుర్కోవడానికి బీజేపీ తక్షణమే స్పష్టమైన ప్రకటన చేయాల్సిన అవసరం ఏర్పడింది. బీజేపీ అగ్రనేత సంచలన ప్రకటన ఈ నేపథ్యంలో బీహార్ బీజేపీలో కీలక నాయకుడు, ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి రంగం లోకి దిగారు. ముంగేర్ జిల్లా లోని తారాపూర్ స్థానం నుంచి పోటీ చేస్తున్న ఆయన, ఓ ఇంటర్వ్యూలో నితీష్ కుమార్ పై నెలకొన్న సందిగ్ధతకు తెరదించారు. సామ్రాట్ చౌదరి మాట్లాడుతూ మా వద్ద ముఖ్యమంత్రి పదవికి ఎలాంటి ఖాళీ లేదు. నితీష్ ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్నారు, మున్ముందు కూడా ఆయనే కొనసాగుతారు. 2005 అక్టోబర్‌లో నితీష్ కుమార్ ను తొలిసారి సీఎం అభ్యర్థిగా ప్రకటించింది కూడా బీజేపీయే. నితీష్ కుమార్ భావజాలం వేరుగా ఉన్నప్పటికీ, ఎన్డీయే కూటమిలో అందరికీ ఆమోదయోగ్య మైన నాయకుడు ఆయనే. దీని పై ఎలాంటి చర్చ అవసరం లేదు అని కుండ బద్దలు కొట్టారు. ఈ సందర్భంగా సామ్రాట్ చౌదరి రాబోయే ఐదేళ్లలో తమ కూటమి లక్ష్యాలను కూడా వివరించారు. రాబోయే ఐదేళ్లలో బీహార్‌కు రూ. 20 లక్షల కోట్ల పెట్టు బడులను తీసుకురావడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం 7,282 ఎకరాల రిజర్వ్ ల్యాండ్ అందుబాటులో ఉండగా, 50,000 ఎకరాల భారీ ల్యాండ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. చారిత్రక బంధాన్ని గుర్తు చేసిన సామ్రాట్ చౌదరి నితీష్ కుమార్ దాదాపు 29 ఏళ్లుగా (మధ్యలో కొంత విరామం మినహా) బీజేపీతో కలిసి ప్రయాణం చేశారని సామ్రాట్ చౌదరి గుర్తు చేశారు. బీజేపీ మద్దతు తోనే లాలూ ప్రసాద్ యాదవ్, నితీష్ కుమార్ ముఖ్యమంత్రులు అయ్యారని తెలిపారు. 1990 లో లాలూ యాదవ్ ముఖ్యమంత్రి అయిన జనతాదళ్ ప్రభుత్వానికి బీజేపీ మద్దతు ఇచ్చింది, కానీ లాలూ కేవలం ఆరు నెలల్లోనే బీజేపీకి దూరమయ్యారు. అయితే, నితీష్ కుమార్ మాత్రం బీజేపీతో తన అనుబంధాన్ని కొనసాగించారని ఆయన చారిత్రక విషయాలను వెల్లడించారు. జేడీయూ ధ్రువీకరణ బీజేపీ నేత సామ్రాట్ చౌదరి ప్రకటనకు మద్దతుగా జేడీయూ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా కూడా స్పందించారు. ఎన్డీయేలో నితీష్ కుమార్‌ను తదుపరి సీఎంగా ప్రకటించడానికి పూర్తి ఏకాభిప్రాయం ఉందని, మిత్రపక్షాల మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రకటనతో బీహార్ ఎన్నికల్లో నాయకత్వ అంశంపై నెలకొన్న అనిశ్చితికి తాత్కాలికంగా ముగింపు పడింది.

## కొమురం భీమ్ చరిత్ర తెలుసుకోండి..

- మొదటి పేజి తరువాయి

నిజాం అధికారిని చంపి, అరెస్టు నుంచి తప్పించు కున్నాడు. నేను మాట్లాడేది కొమురం భీమ్ గురించే. ఈ నెల 22న ఆయన జయంతి జరిగింది. ఎంతో మంది హృదయాల్లో చెరగని ముద్ర వేసిన భీమ్ గురించి యువత తెలుసు కోవాలి' అని మన్ కీ బాత్ బాత్ లో పిలుపునిచ్చారు. పండుగల సమయంలో దేశ ప్రజలంతా స్వదేశీ ఉత్పత్తులనే కొనుగోలు చేయాలని ప్రధాని నరేంద్రమోదీ విజ్ఞప్తి చేశారు. మన పండుగలు సామాజిక ఐక్యతకు ఉదాహరణ అని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో సాయుధ దళాలు, నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల్లో ప్రభు త్వం సాధించిన విజయాన్ని ప్రశంసించారు. మానవ శ్రేయస్సుకు

ఉపయోగపడే విధంగా దేశ ప్రజలంతా మొక్కలు నాటాలని, మన గ్రంథాలలో ఇదే విషయాన్ని వివరించారని గుర్తు చేశారు. ఈ నెల 31న జరగనున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని గుర్తు చేసుకున్న పీఎం.. ఆ రోజున దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐక్యతా పరుగు కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు.

## ఇంకెవరి దగ్గర ఈ క్షిపణి లేదు... విజయవంతంగా పరీక్షించాం

- మొదటి పేజి తరువాయి

యుద్ధాన్ని పర్యవేక్షిస్తున్న జనరల్స్‌తో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా రష్యా సైనిక దళాల చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్ వాలెరీ గెరాసిమోవ్ మాట్లాడుతూ.. ఈ క్షిపణి పరీక్ష సమయంలో అణుశక్తితో ఏకధాటిగా 15 గంటల పాటు గాల్లో ప్రయాణించిందని, మొత్తం 14,000 కిలోమీటర్ల దూరాన్ని చేరుకుందని పుతిన్‌కు వివరించారు. ఈ క్షిపణికి దాదాపు అపరిమితమైన పరిధి ఉందని, దాని ప్రయాణ మార్గాన్ని అంచనా వేయడం అసాధ్యమని ఆయన తెలిపారు.

నాటో దేశాలు '%ూాజ-ళ%-9 స్కైఫాల్' అని పిలుస్తున్న ఈ బురవెస్నిక్ క్షిపణి గురించి పుతిన్ మాట్లాడుతూ, "ఇది ప్రపంచంలో మరెవరి దగ్గరా లేని ఒక ప్రత్యేకమైన ఆయుధం. ఒకప్పుడు ఇలాంటి క్షిపణి తయారీ అసాధ్యమని మా నిపుణులే చెప్పారు. కానీ ఇప్పుడు కీలకమైన పరీక్షలు పూర్తయ్యాయి" అని అన్నారు. ఈ ఆయుధాన్ని మోహరించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని ఆయన జనరల్ గెరాసిమోవ్‌ను ఆదేశించారు. 2001లో యాంటీ-బాలిస్టిక్ మిస్సైల్ ఒప్పందం నుంచి అమెరికా ఏకపక్షంగా వైదొలగడం, నాటో కూటమిని విస్తరించడం వంటి చర్యలకు ప్రతిస్పందనగా 2018లోనే పుతిన్ ఈ క్షిపణి గురించి తొలిసారి ప్రకటించారు. ఉక్రెయిన్‌కు అమెరికా అత్యాధునిక ఆయుధాలు, నిఘా సమాచారం అందిస్తున్న నేపథ్యంలో, రష్యాపై దాడి చేస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించేందుకే ఈ పరీక్షను సరైన సమయంలో నిర్వహించినట్లు స్పష్టమవుతోంది.

## పవన్ కళ్యాణ్ అపాయింట్మెంట్ ఇవ్వండి వైసీపీ మాజీ ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి

దారుణమని గ్రంధి వ్యాఖానించారు. పోలీసు అధికారి పేకాట ఎప్పుడు ఆపాడో అప్పుడు వాళ్లకు వ్యతిరేకం అయ్యాడని గ్రంధి చెప్పుకొచ్చారు. కొత్త ప్రభుత్వం వచ్చి 16 నెలలు అయ్యింది. పోలీసులు రెండు నెలలుగా పేకాట క్లబ్ లు ఆపేశారు. 14 నెలలుగా భీమవరం క్లబ్ లలో పేకాట జరిగింది. ప్రజా ప్రతినిధి, అధికార కూటమికి చెందిన వ్యక్తి ప్రతి క్లబ్ నుంచి రూ.10 లక్షలు తీసుకుంటున్నాడని ప్రజలు చర్చించు కుంటున్నారు. ఒక్కో బ్రాందీ షాపు నుంచి నెలకు రూ.4.5 లక్షలు తీసుకుంటున్నారని అనుకుంటున్నారు అని గ్రంధి వెల్లడించారు. డీఎస్పీ జయసూర్య విషయంలో రఘురామ కృష్ణ రాజు చెప్పింది కరెక్ట్ అని గ్రంధి అన్నారు. అసలు దొంగ ఎవరనేది తెలుసు కోవడానికి పవన్ కళ్యాణ్ కు ఒక్క నిముషం కూడా పట్టదన్న గ్రంధి. పేకాట విషయంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకున్నందుకు మనస్పూర్తిగా అభినందిస్తున్నాని తెలిపారు.

## వైకాపా పార్టీనా..? నేరాలకు అలవాటుపడ్డ ముఠానా?

మొదటి పేజీ తరువాయి

ఊరుకుని మళ్లీ అదే వీడియోతో తాజాగా తప్పుడు ప్రచారం ప్రారంభించారు. ఈ ఫేక్ ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దు. తప్పుడు ప్రచారాలు చేసేవారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసుల్ని కోరుతున్నాను" అని లోకేశ్ వివరించారు.

## ఇంకెవరి దగ్గర ఈ క్షిపణి లేదు... విజయవంతంగా పరీక్షించాం

మొదటి పేజీ తరువాయి


మోహరింపునకు సిద్ధమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ క్షిపణి పరీక్ష, గత వారం నిర్వహించిన అణు విన్యాసాలు.. అమెరికా సహా పాశ్చాత్య దేశాలకు రష్యా పంపుతున్న బలమైన సంకేతంగా అంతర్జాతీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు.రాయిటర్స్ కథనం ప్రకారం, అక్టోబర్ 21న ఈ క్షిపణిని పరీక్షించారు. సైనిక దుస్తుల్లో ఉన్న పుతిన్.. ఉక్రెయిన్

## ప్రతినెలా ఒక యుద్ధం ఆపుతా ట్రంప్

మొదటి పేజీ తరువాయి


పేర్కొన్నారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ సమస్యను త్వరలో పరిష్కరిస్తా, ప్రస్తుతం పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య ఇటీవలే ప్రారంభమైన సంఘర్షణ మాత్రమే మిగిలి ఉందని ట్రంప్ అన్నారు. దానిని కూడా తాను త్వరలోనే పరిష్కరిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నాకు ఇద్దరు తెలుసు, పాకిస్తాన్ ఫీల్డ్ మార్షల్, ప్రధాన మంత్రి ఇద్దరూ చాలా మంచి వ్యక్తులు. నేను ఖచ్చితంగా చెబుతున్నాను, దీన్ని కూడా త్వరలోనే పరిష్కరిస్తాను అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇది నా అభిరుచి అని చెప్పకూడదు, ఎందు కంటే ఇది చాలా తీవ్రమైన విషయం, కానీ నిజం చెప్పాలంటే, నేను దీనిలో మంచివాడిని, నాకు ఇది చేయడం ఇష్టం. అయితే ఈ పనిని ఐక్యరాజ్యసమితి చేయాలి, కానీ వాళ్ళు చేయరు అని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి పై ట్రంప్ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. నేను ప్రసంగిస్తుంటే ఐక్యరాజ్యసమితి నా టెలిప్రాంప్టర్‌ను ఆపివేసింది. నేను టెలిప్రాంప్టర్ లేకుండా మాట్లాడవలసి వచ్చింది. వారు అలాంటి వాటిలో మాత్రమే మంచివారు. ఎస్కలేటర్ కూడా సరిగ్గా పనిచేయడం లేదు, ఆగిపోయింది. కానీ యుఎన్ లో చాలా సామర్థ్యం ఉంది, వారు ఏదైనా చేస్తే బాగుండు. ఈ విషయంలో వారు మాకు ఎలాంటి సహకారం అందించలేదు అని విమర్శించారు. ఆసియా పర్యటనలో ట్రంప్ డొనాల్డ్ ట్రంప్ ఆదివారం మలేషియా చేరుకోవడంతో అతని ఐదు రోజుల ఆసియా పర్యటన ప్రారంభ మైంది. జనవరిలో పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ విదేశాలలో ఇంత సుదీర్ఘంగా ఉండటం ఇదే మొదటిసారి. కౌలాలంపూర్‌లో ప్రారంభమయ్యే ఆసియాన్ సదస్సులో ట్రంప్ పాల్గొననున్నారు. థాయ్‌లాండ్-కంబోడియా కాల్పుల విరమణ ఒప్పందం ట్రంప్ సమక్షంలో థాయ్‌లాండ్, కంబోడియా నాయకులు విస్తరించిన కాల్పుల విరమణ ఒప్పందం పై సంతకం చేశారు. తమ రెండు దేశాల మధ్య శాంతి స్థాపనకు ట్రంప్ వ్యక్తిగతంగా చూపించిన నిబద్ధతకు థాయ్ ప్రధాన మంత్రి ధన్యవాదాలు తెలిపారు. త్వరలో ఆయుధాలను ఉపసంహరించు కోవడం, యుద్ధ ఖైదీలను విడుదల చేసే ప్రక్రియను ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రకటన పూర్తిగా అమలు చేయబడితే, అది శాశ్వత శాంతికి పునాది వేస్తుందని ప్రధాన మంత్రి అన్నారు. మలేషియా తర్వాత ట్రంప్ జపాన్‌కు వెళ్తారు. అక్కడ కొత్తగా ఎన్నికైన ప్రధాన మంత్రి సనే తకైచీని కలుస్తారు. ఆ తర్వాత అంతర్జాతీయ వాణిజ్య శిఖరాగ్ర సమావేశానికి ముందు చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ను కలవడానికి దక్షిణ కొరియాలోని బుసాన్ చేరుకుంటారు.

## ఎల్ వో సి చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 26 ః
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.
యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామానికి చెందిన కొరకొప్పుల సత్తయ్య గౌడ్, కాలు సర్జరీ కోసం పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్ లో చేరడం జరిగినది , కాగా ఆయనకు వైద్య ఖర్చుల నిమిత్తం, ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సర్జరీ కోసం 75 వేల రూపాయల ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైస రాజేష్ , చొల్లేరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్ కురుమ, చొల్లేరు గౌడ సంఘం అధ్యక్షులు గడ్డమీది శ్రీనివాస్ గౌడ్, వలిగొండ మండలం రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్ , మహ్మద్ జానీ, ఎర్రగుంట స్వామి, కొరకోప్పుల ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## నిశ్చితార్థ వేడుకలకు హాజరై ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం /కొత్తగూడెం: నగరంలోని బల్లేపల్లిలో మొగిలి పాపి రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు జొన్నలగడ్డ రవి కుమారుడు ప్రశాంత్ నిశ్చితార్థ వేడుకకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కాబోయే వధూవరులకు పట్టు వస్త్రాలు అందజేసి దీవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, బెల్లం శ్రీనివాస్, టిపిసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, మొగిలిచర్ల సైదులు, కాంపాటి రమేష్, ఎన్నిగండ్ల నాగేశ్వరరావు, బోసిరెడ్డి రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కొత్తగూడెంలో..: ప్రముఖ వ్యాపారి పల్లబోతు వాసు ప్రధమ కూతురి నిశ్చితార్థ వేడుక లక్ష్మీదేవి పల్లి లోని ఎస్ ఎస్ కన్వెన్షన్ లో జరగ్గా.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి హాజరై.. ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ల మురళి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, నాయకులు జేవీఎస్ చౌదరి, సొసైటీ డైరెక్టర్ మండే హనుమంతరావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సుజాత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తోటి వైద్య సిబ్బంది.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 26.
వలిగొండ యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం గా పనిచేస్తున్న పోలేపల్లి సుజాత ఇటీవల రోడ్డు ప్రమాదంలో యాక్సిడెంట్ ట్రాక్టర్ ఢీకొట్టడంతో చనిపోవడం జరిగింది ఆ కుటుంబాన్ని సుందిషాల గ్రామంలో పరామర్శించి తోటి వైద్య సిబ్బంది.
వర్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో వర్కట్పల్లి 25వేల రూపాయలు నాగారం 13వేల రూపాయలు గొల్లేపల్లి 7500 నెమలీ కాలువ 3000 రూపాయలు ఎం.ఎల్.హెచ్.పి 1500 రూపాయలు మొత్తం 50వేల రూపాయలు పోలేపల్లి సుజాత కుమారులకు ఆదివారం దశదినకర్మ సందర్భంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్కర్పల్లి హాస్పిటల్ సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది

## బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడి తల్లి ని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు.



సి కె న్యూస్ చింతకని ప్రతినిధి. చింతకాని మండలం చిన్న మండవ గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పర్చగాని ఏడుకొండలు తల్లి కి ఇటీవల కాలంలో తొంటి ఎముకకు ఖమ్మం మమత ఆసుపత్రిలో శాస్త్ర చికిత్స జరిగినది .
విషయం తెలిసిన చిన్నమండవ ఎమ్మార్పీఎస్ నాయకులు జొన్నలగడ్డ పుల్లరావు , గుండ్ల రాంబాబు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి.ధైర్యాన్ని చెప్పారు..

## అభివృద్ధి పథంలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం ,ఎమ్మెల్యే కడియం శ్రీహరి





సీకే న్యూస్ అక్టోబర్ 26 ఆదివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్
ధర్మ సార్ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది.
గుర్ర ప్రసాద్ మాట్లాడుతూ 23 వ తారీఖు నాడు తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల పెద్ద మొత్తంలో మండలాలు, గ్రామాల అభివృద్ధి పై ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 119 నియోజకవర్గంలోని బి టి రోడ్లను అభివృద్ధి పరుచుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రారంభించారు. మొదటి విడతగా కొన్ని నియోజకవర్గ వర్గాల ఎంపిక చేసుకొని హాం అనే పేరు పెట్టి మొదటి అవకాశంగా స్టేషన్గన్పూర్ను తీసుకొని ఉండడం సంతోషకరం మాజీ ఉపముఖ్యమంత్రి వర్యులు స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్యమంత్రితో సన్నిహిత్యంతో నియోజకవర్గానికి రోడ్ల కొరకు 300, 33 కోట్లు 71, నిధులు తీసుకొచ్చారు ఇట్టి నిధుల కొరకు జీవోను ఏర్పాటు కూడా చేశారు. ఇంత అభివృద్ధి చేసిన కడియం శ్రీహరిని ప్రతిపక్ష పార్టీ ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుంది. ధర్మసాగర్ మండలంలోని కి ఐదు రోడ్లు మంజూరైనవి పంచాయతీరాజ్ డిపార్ట్మెంటు నుండి మూడు రోడ్లు ఆర్ అండ్ బి డిపార్ట్మెంటు నుండి రెండు రోడ్లు, మంజూరైనవి ,ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుండి నిధులు మన ధర్మసాగర్ మండలంలోనికి రాలేదు పంచాయతీరాజ్ నుండి నిధులు 141 కోట్లు 11 లక్షల నిధులు వచ్చాయి. మన ధర్మసాగర్ మండలానికి మూడు రోడ్లు వచ్చాయి. మొదటి రోడ్డు ఉనికి చర్ల క్రాస్ రోడ్డు నుండి రాపాకపల్లి వరకు, 2పాయింట్ 1 కిలోమీటర్లు డిస్టెన్స్ ,రెండవది ఖ్యాతంపల్లి నుండి పెద్ద పెండ్యాల వరకు నాలుగు కిలోమీటర్లు 610 మీటర్లు, మూడవది తాటికాయల నుండి రాంపూర్ వయా పెద్ద పెండ్యాల 8 కిలోమీటర్లు మంజూరైనవి. పంచాయతీరాజ్ నుండి వచ్చినవి ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ నుండి నియోజకవర్గానికి నిధులు 91.55 కిలోమీటర్ల రోడ్లు వచ్చాయి 171 కోట్లు 82 లక్షలు వచ్చాయి ఆర్ అండ్ బి నుండి మన ధర్మసాగర్ మండలానికి నారాయణగిరి నుండి కొత్తకొండ వయా బండ తండా, ఎర్రబెల్లి ఎనిమిది కిలోమీటర్లు, మడికొండ నారాయణగిరి వయా ఎల్కుర్తి ముప్పారం వరకు రెండు పొడవు వెడల్పు రోడ్లు 7. 8 200 మీటర్లు ఖర్చు ఆరు కోట్ల 32 లక్షలు, మడికొండ నారాయణగిరి పొడవు వెడల్పు 9.8 కిలోమీటర్లు ఖర్చు 15 కోట్లు 13 లక్షలు, వచ్చాయి .ధర్మసాగర్ మండలానికి 2024 ,2025 సంవత్సరానికి వచ్చిన నిధులు నియోజకవర్గానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి 333 కోట్ల 71 లక్షల నిధులు ఇవి కాకుండా కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా పదవి చేపట్టిన నుండి 13 వందల కోట్ల 88 లక్షలు నియోజకవర్గానికి తీసుకువచ్చినారు 2025 సంవత్సరంలో ధర్మసాగర్ మండలం లో అభివృద్ధి కార్యక్రమాలు జరిగినవి పెద్ద పెండ్యాల గ్రామములో సిసి రోడ్లు ఒక కోటి 76 లక్షలు అదే గ్రామంలో 46 లక్షలు సీసీ రోడ్లు అభివృద్ధి జరిగినది. 1 కోటి 8 లక్షలు నిధులు ఎస్ డి ఎస్ ధర్మసాగర్ మండలంలోని 15 లక్షలు డ్రింకింగ్ వాటర్ కు గ్రామ లలో బోర్లు వేసి ఎండాకాలంలో దాహం తీర్చుట కొరకు సహాయం చేశారు 15 లక్షలు నిధుల్ని పెట్టి పాఠశాల మైనర్ రిపేర్లకు సహాయం చేశారు ఇన్ని చేసినా కడియం శ్రీహరిని ప్రతిపక్ష పార్టీలు మాత్రం దుమ్మెత్తి పోస్తున్నాయి. శ్రీహరి తన నియోజకవర్గానికి అభివృద్ధికి సేవ చేయడమే నా సదుద్దేశం అని ముందుకు అడుగు వేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు అజ్ఞానంగా మాట్లాడుతుండడం హేయనీయం నియోజకవర్గానికి అభివృద్ధికి తోడ్పాటు ప్రజలకు మంచి చేసే విధంగా ఉండాలని మంచి చేసేవాడు మంచి అని చెప్పకపోయినా అబద్ధాలు రుద్దడం మంచిది కాదని, కడియం శ్రీహరి కి సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గంలోని ప్రజలందరూ కృతజ్ఞతలు తెలియపరుస్తూ ఉన్నామని అన్నారు తదనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మార్పియస్ తొలితరం నేత జాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ ను పరామర్శించిన

ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ.



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆలేరు మండలం: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం లో ఇటీవల బీసీ రిజర్వేషన్ సాధన కోసం జరిగిన తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమంలో భాగంగా ఆలేరు నియోజకవర్గ కేంద్రం లో ప్రమాదవశాత్తు బైక్ పై నుండి పడిపోయి గాయపడ్డ ఎమ్మార్పియస్ తొలితరం నేత జాతీయ నాయకులు కందుల శంకర్ మాదిగ ను ఆలేరు మండలం మంతపురి గ్రామంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ పరామర్శించడం జరిగింది. కందుల శంకర్ మాదిగ త్వరగా కోలుకోవాలని దళిత, బీసీ ఉద్యమాలకు వెన్నుదన్నుగా కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించడం జరిగింది. చంద్ర స్వామి మాదిగ వెంట ఆలేరు మండల అధ్యక్షులు కందుల నర్సింగ్ రావ్ మాదిగ, గట్టు రాములు మాదిగ, పుల్లూరి రవి కుమార్ మాదిగ తదితరులు ఉన్నారు.

## ఓణీల %డ% పంచ కట్టు వేడుకల్లో పాల్గొన్న మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. వందనం గ్రామం మాజీ సర్పంచ్ ఆవుల నాగేశ్వర రావు తమ్ముడు ఆవుల రాము కుమార్తె మహి ఓణిల వేడుక మరియు నాగచరణ్ పంచకట్టు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, కాంగ్రెస్ నాయకులు కిలారు మనోహర్ బాబు,కన్నెబోయిన గోపి, ఆత్మ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు మండల కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ %=ఫ్రీ, ూఖ% రహీంతుల్లా మరియు మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఓణీల ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న మండల సిపిఐ పార్టీ నాయకులు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. చింతకాని మండలం వందనం గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆవుల నాగేశ్వరరావు తమ్ముడు ఆవుల రాము కుమార్తె మహి ఓణీల ఫంక్షన్ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గం సభ్యులు కూచిపూడి రవి సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సిపిఐ మండల నాయకులు సింగారపు సత్యనారాయణ బాల మధుసూన్ రెడ్డి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఆవుల పుల్లారావు తదితరులు ఉన్నారు

## ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం పోరాటాలే మార్గం.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు




సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిరక్షణ కోసం పోరాటాలే మార్గమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని నాగలవంచ గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ మహాసభ ఆదివారం జరిగింది. ఈ మహాసభకు అధ్యక్షత వహించింది వత్సవాయి జానకి రాములు బంధం రాజ్యం... పొన్నం వెంకటేశ్వరరావు. మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు జరిగాయన్నారు. పోరాటాల ఫలితంగా అనేకమంది కూలీలకు లబ్ధి చేకూరిందన్నారు. యూపీఏ వన్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుత బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కూలీల వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ సీజన్లో తప్ప మిగతా సమయాలలో వ్యవసాయ కార్మికులు ఉపాధి లేక ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధిర నియోజకవర్గం ఆంధ్ర ప్రాంతానికి బోర్డర్లో ఉండటం వలన మధిర నియోజకవర్గంలోనే వ్యవసాయ కార్మికులు ఆంధ్ర ప్రాంతానికి పనుల కోసం వలస పోతున్నారన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తే వ్యవసాయ కార్మికులు వలస పోవలసిన అవసరం ఉండదు అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అడిగిన వారందరికీ ఉపాధి కల్పించవలసి ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెట్టిన కొర్రీల వలన వ్యవసాయ కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు. అనేకమంది కూలీలు కుటుంబాలు గడవక ఉపాధి లేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావు రైతు సంఘం జిల్లా నాయకులు మడుపల్లి గోపాలరావు. సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము ఆలస్యం రవి కందర బోయిన కొండలరావు రౌతు అప్పారావు నక్కన బోయిన శాంతారావు ఐదు మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.
మధిర డివిజన్ వ్యవసాయ కార్మిక సంఘం నూతన అధ్యక్ష కార్యదర్శులుగా.
బంధం శ్రీనివాసరావు.. పాపినేని రామ నర్సయ్య..
ఉపాధ్యక్షులుగా వత్సవాయి జానకి రాములు బంధం రాజ్యం.
ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వీరితోపాటు
కార్యవర్గ సభ్యులుగా 26 మందిని ఎన్నుకోవడం జరిగింది

## మత్స్యకారులకు హై కోర్టు న్యాయవాదుల మద్దతు

సి కే న్యూస్ బల్క్ డ్రగ్స్ పరిశ్రమ రద్దు చేయాలంటూ 43 రోజులుగా శాంతియుత రిలే నిరాహార దీక్షలు చేస్తున్న రాజయ్యపేట మత్స్యకారులకు అత్యున్నత న్యాయస్థానం న్యాయవాదుల మద్దతు లభించింది. ఆదివారం 43 వ రోజు బల్క్ డ్రగ్స్ పరిశ్రమకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న దీక్షా శిబిరానికి ఆల్ ఇండియా లాయర్ యూనియన్ కేంద్ర పరిపాలన కమిటీ అధ్యక్షులు సుంకర రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో న్యాయవాదుల బృందం చేరుకుని మత్స్యకారులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సముద్ర తీర ప్రాంతాల్లో వేలాది కుటుంబాలు తర తరాలుగా సముద్రం పై ఆధారపడి జీవనోపాధి పొందుతున్నారన్నారు. మత్స్యకారులకు చేపల వేట తప్ప వేరే పని చేతకాదని తెలిపారు. అలాంటి ఈ ప్రాంతంలో మందుల పరిశ్రమలు ఏర్పాటుచేసి మత్స్యకారుల జీవితాలను నాశనం చేయాలని చూస్తున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం మంచిది కాదని హితవు పాలికారు. బల్క్ డ్రగ్స్ రద్దు చేయాలంటూ మత్స్యకారుల పోరాటానికి మద్దతిచ్చే వారిని నిర్బంధించడం అంక్షలు విధించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. వారిని అడ్డుకునే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. తక్షణమే ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకుని బల్క్ డ్రగ్స్ రద్దు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులకు అండగా న్యాయవాదుల మద్దతు ఉంటుందని తెలిపారు. మత్స్యకారుల దీక్షా శిబిరంలో కూర్చుని నిరసన తెలిపారు. వైయస్సార్ సిపి నాయకులు వీసం రామకృష్ణ, సీరం నరసింహామూర్తి మాట్లాడుతూ బల్క్ డ్రగ్స్ వ్యతిరేకంగా నిరసన తెలియజేస్తున్న వారిని మత్స్యకారులకు మద్దతిచ్చే వారిని ఆంక్షలు పేరుతో అడ్డుకోవడం సరైనది కాదన్నారు. ప్రస్తుతం ఉన్న పరిశ్రమల వల్ల మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. అనంతరం తీర ప్రాంతంలో ఉన్న ఉప్పుటేరును స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ హెటిరో రసాయన పరిశ్రమ వ్యర్థ జలాలను పైపు లైన్ ద్వారా సముద్రం లోకి విడుదల చేయడంతో ఈ ప్రాంతంలో చేపలు చనిపోతున్నాయని అలాగే భూగర్భ జలాలు కలుషితమై తాగనీరు కలుషితం అయ్యి ఇక్కడ ప్రజలు తీవ్ర అనారోగ్యాలు బారిన పడుతున్నారని ఆయన దృష్టిలో ఉంచారు. అనంతరం తాము చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలవాలని రాజేంద్రప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ, పిఠాపురం, విశాఖపట్నం లకు చెందిన న్యాయవాదుల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు, ప్రతినిధులు భాస్కరాచార్యులు, అల్లు సురేష్, నూకల వెంకటేశ్వరరావు, భగాది తులసీదాస్, పూర్ణిమ, సంతోషి, స్థానిక మత్స్యకారులు జడ్పిటిసి కాసులమ్మ, ఎంపీటీసీ సత్తియ్య, కమిటీ నాయకులు కాశి, సోమేశు, మధు, విశ్వనాధం తదితరులు ఉన్నారు.

# మరో స్లీపర్ బస్సులో మంటలు.. డ్రైవర్ కు కృతజ్ఞతలు!



హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి బస్సు కర్నూలు వద్ద ఘోర అగ్నిప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. ఆ ఘటనలో 19 మంది సజీవ దహనం అయ్యారు. ఆ ఘటన ఇంకా మరువక ముందే మరో ఏసీ స్లీపర్ బస్సు అగ్ని ప్రమాదానికి గురైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఆ బస్సులోనూ 39 మంది ప్రయాణికులు ఉండటం గమనార్హం.అవును... కర్నూలులో జరిగిన బస్సు ప్రమాద ఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురుచేసిన వేళ... ఆదివారం మరో స్లీపర్ బస్సు అగ్నిప్రమాదానికి గురైంది. ఇందులో భాగంగా.. ఆగ్రా-లఖ్ నవూ ఎక్స్ ప్రెస్ వే పై ఓ ప్రైవేటు బస్సులో మంటలు చెలరేగాయి. రెహ్రి టోల్ ప్లాజా సమీపంలో ఆదివారం తెల్లవారుజామున మంటలు చెలరేగాయని అధికారులు తెలిపారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ సంఘటన తెల్లవారుజామున 4:45 గంటలకు, టోల్ ప్లాజాకు సుమారు 500 మీటర్ల ముందు జరిగింది. ఈ ప్రైవేట్ బస్సు అకస్మాత్తుగా మంటల్లో చిక్కుకుంది. దీంతో.. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక దళం బృందాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. మంటలు వ్యాపించే ముందు ప్రయాణికులంతా సేఫ్ గా దిగిపోయారు.ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని.. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని పోలీసులు ధృవీకరించారు. మూడు అగ్నిమాపక యంత్రాలను సంఘటనా స్థలానికి చేరుకుని ఒక గంటలోపు మంటలను అదుపులోకి తెచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సమయంలో బస్సు యజమాని ప్రత్యామ్నాయ వాహనాన్ని ఏర్పాటు చేసి, ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసింది.ఈ క్రమంలో... కాలిపోయిన బస్సును ఎక్స్ ప్రెస్ వే నుండి తొలగించిన అనంతరం ట్రాఫిక్ సాధారణ స్థితికి చేరుకుందని అధికారులు తెలిపారు. ప్రైవేట్ బస్సులలో భద్రతా లోపాలపై పెరుగుతున్న ఆందోళనల మధ్య ఈ సంఘటన జరిగింది. ఒక నెలలోపు, భారతదేశంలో రెండు ఘోరమైన బస్సు మంటలు 40 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, డజన్ల కొద్దీ గాయపడ్డారు!

**డ్రైవర్ కు థాంక్స్!:**

కర్నూలు లో జరిగిన బస్సు ప్రమాద ఘటనలో ప్రయాణికులను కాపాడటానికి ప్రయత్నించకుండా డ్రైవర్ పారిపోయాడని, ప్రమాదం జరిగిన వెంటనే బస్సు ఆపలేదని చెబుతూ అతడివైపూ పలు వేళ్లు చూపిస్తున్న వేళ.. తాజా ఘటనలో మాత్రం డ్రైవర్ ను ప్రయాణికులు, ప్రజలు అభినందిస్తున్నారు. కారణం... మంటలు వ్యాపించిన వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ ప్రయాణికులందరినీ కిందకు దించేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

ఈ సందర్భంగా స్పందించిన డ్రైవర్ జగత్ సింగ్... మొదట బస్సు చక్రంలో ప్రారంభమైన మంటలు వాహనంలోని మిగిలిన భాగాలకు వ్యాపించాయని తెలిపారు.

కాగా... అక్టోబర్ ప్రారంభంలో జైసల్మేర్ లో జరిగిన మరో భయంకరమైన అగ్నిప్రమాదంలో 20 మందికిపైగా ప్రయాణికులు మరణించిన సంగతి తెలిసిందే! ఈ ఘటనలో అనేకమంది గాయపడ్డారు! బస్సు ఎయిర్ కండిషనింగ్ యూనిట్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇది సంభవించిందని చెబుతున్నారు! దీని తర్వాత తాజాగా కర్నూలు ఘటన చోటు చేసుకుంది!

# మావోయిస్ట్ పార్టీ లేఖకు ఆశన్న జవాబు.. ఏమన్నారంటే.?

అరణ్యాల లోపల సాగిన ఆ 'విప్లవ యాత్ర'కు ఇప్పుడు ఆత్మపరిశీలన ప్రారంభమైందా..? ఒకప్పుడు 'తుపాకీ భాష'లో న్యాయం చెబుతామని చెప్పిన వారు.. ఇప్పుడు ఆ తుపాకీని అప్పగించి మాట్లాడుతున్నారంటే.. మారిపోయేందుకు ఒక్క క్షణం చాలన్న నిజం ఒప్పుకోక తప్పదు. మావోయిస్టు సిద్ధాంతకర్తలు మల్లోజుల వేణుగోపాల్‌రావు, తక్కెళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న ఇటీవల లొంగిపోవడం ఆ ఉద్యమ చరిత్రలో అతి పెద్ద మలుపు. కానీ ఆశన్న తాజాగా విడుదల చేసిన వీడియో మాత్రం.. ఆ లొంగుబాట వెనుక ఉన్న మానసిక యుద్ధాన్ని, సిద్ధాంత సంక్లిష్టతను మరో కోణంలో చూపిస్తోంది. లొంగిపోయిన తర్వాత మావోయిస్ట్ పార్టీ విడుదల చేసిన లేఖతో ఇద్దరికి, వారి అనుచరులకు భద్రతను పెంచారు. లొంగిపోయి దాదాపు రెండు వారాలకు ఎక్కువగానే అయినా వారు భద్రత మధ్యనే జీవిస్తున్నారు. ఎప్పుడు ఎక్కడ రికార్డు చేసిందో తెలియదు కానీ ఒక వీడియో మాత్రం రిలీజ్ అయ్యింది. ఇందులో ఆశన్న తన లొంగుబాటు గురించి పార్టీకి వివరించారు. ఆశన్న మాట్లాడుతూ.. 'ఇది ద్రోహం కాదు, దారి మార్పు' అని స్పష్టంగా చెప్పడం గమనార్హం. తుపాకీతో సాగిన విప్లవం ఇప్పుడు ఆలోచనలతో సాగాలని ఆయన పార్టీకి సైతం పిలుపునిచ్చారు. 'మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమష్టిగా తీసుకున్న నిర్ణయమే లొంగిపోవడం' అని ఆశన్న వివరించడం ద్వారా.. ఈ లొంగుబాటు వ్యక్తిగత భయం కాదని, ఒక ప్రణాళికాత్మక మార్పు అని అర్థం అవుతోంది.

**అడవి పోరాటాలకు కాలం చెల్లింది..**

ఇది కేవలం లొంగుబాటు కాదు ఇది ఒక ఆత్మపరిశీలన. ఉద్యమం అంటే కేవలం అడవిలో ఉండిపోవడం కాదు.. బుల్లెట్లు, రక్తమే జవాబు కాదు.. సమాజం మార్చే ఆలోచన కూడా కావచ్చని ఆశన్న స్పష్టం చేశారు. 'విప్లవం ఆగింది కానీ ఆత్మ సజీవంగా ఉంది' అనే ఆయన మాటలు, ఒక ఉద్యమం అంతర్గతంగా ఎలా పరిణమిస్తుందో చెప్పే సూచికలుగా కనిపిస్తున్నాయి. మావోయిస్టు నాయకత్వం మాత్రం తమ లొంగుబాటును తీవ్రంగా తప్పు పట్టింది. పార్టీ ఇచ్చిన



ప్రకటనలో 'వారు విప్లవ ద్రోహులు, ప్రభుత్వం ఇచ్చే తాయిలాలకు ఆశపడి లొంగిపోయారు.' అని ఆరోపించింది. అది కేవలం ఆశన్నపై కోపం కాదు, ఒక అంతర్గత భయానికి ప్రతిబింభం. ఎందుకంటే మావోయిస్టు సిద్ధాంతం ఇప్పటి యుగంలో క్షీణించిపోతుందనే భయం వారికి తట్టుకుంటోంది.

**ప్రశాంతంగా కనిపించిన మావోయిస్టులు..**

ఆశన్న రికార్డు చేసిన వీడియోలో ఆయన చుట్టూ ఉన్న మావోయిస్టులు రంగురంగుల దుస్తుల్లో ఉల్లాసంగా కూర్చొని కనిపించారు. తుపాకులు లేకుండా, ఆనందంగా ఉన్నట్లు కనిపించింది. అది ఒక విప్లవం నుంచి సాధారణ జీవనానికి మారుతున్న రూపాంతరం అని కొందరు వ్యాఖ్యనిస్తున్నారు. ఒకప్పుడు అరణ్యంలో గర్జించిన వారు ఇప్పుడు పుస్తకం చేతిలో పెట్టుకొని, ప్రశాంతంగా తమ నిర్ణయాన్ని వివరించడం.. అది యుద్ధం ముగిసిందన్న సంకేతం కాకపోవచ్చు.. కానీ యుద్ధం రూపం మారుతోందన్న సూచన మాత్రం ఖచ్చితంగా అయ్యే ఉంటుంది.


**ప్రభుత్వాలు సైతం స్వాగతిస్తున్నాయి..**

మరో వైపు రాష్ట్ర ప్రభుత్వాలూ ఈ పరిణామాన్ని మానవ కోణంలోనే స్వీకరించాయి. ఆశన్న వంటి నాయకులు లొంగిపోవడం అనేది కేవలం ఆయుధాల సమర్పణ కాదు.. ఒక తాత్విక సమర్పణ. ఈ మార్పును అందరూ సానుకూలంగా చూడడం లేదు. ఇంకా విప్లవ పంతాలోనే సాగుతున్న వారికి ఆశన్న చేసింది పార్టీకి మోసంగా కనిపిస్తుంది. విప్లవం బలహీనపడిందన్న భావన అక్కడ ఉన్నవారికి కూడా పెరుగుతోంది అని భద్రతా సంస్థలు అంచనా వేస్తున్నాయి. మరో వైపు ఆశన్న చెప్పిన "మేము కేవలం మార్గం మార్చుకున్నాం, గమ్యం కాదు' అన్న మాటలు, మావోయిజం కొత్త రూపంలో తిరిగి పుట్టవచ్చున్న సంకేతంగా కూడా భావించవచ్చు.

**ఉద్యమం దశ మార్చుకుంటుందన్న ఆశన్న**

ఎందుకంటే ప్రతి విప్లవం రెండు దశలతో ఉంటుంది. ఒకటి ఆయుధాలతో, మరొకటి ఆలోచనలతో.. ఆశన్న, మల్లోజుల వంటి నాయకులు తుపాకీని వదిలేసి పుస్తకాన్ని పట్టుకోవడం అంటే.. రెండో దశ మొదలైనట్లే. ప్రశ్న ఒక్కటే మిగిలింది ఆ పుస్తకం రక్తపుటలు రాయదా, లేక మానవతా పుటలు రాయదా? మావోయిస్టు ఉద్యమం ఇప్పుడు ఎటు వెళ్తుందో ఎవరికీ స్పష్టంగా తెలియకపోయినా.. ఆశన్న వీడియో మాత్రం ఒక విషయం స్పష్టంగా చెప్తోంది. విప్లవం లొంగలేదు, కేవలం తీరు మార్చుకుంది అంతే.. తుపాకీని పేల్చిన చేతులు ఇప్పుడు ప్రజల కోసం ప్రజాలతోని జన జీవనంలో పోరాటాలకు తెరతీసిందని ఆశన్న మాటల్లో అర్థం చేసుకోవచ్చు.

# బిగ్ అలర్ట్... ఈ విషయాల్లో 'ఏఐ'తో జాగ్రత్త గురూ!



ఈ శతాబ్ధపు అద్భుతమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ టెక్నాలజీ ప్రపంచాన్ని కొత్త పుంతలు తొక్కిస్తోందో.. వింతగా మార్చబోతోందో తెలియని పరిస్థితి అని అంటున్నారు. మరోవైపు ఏఐ వల్ల ఉద్యోగాలకు పెద్ద ఎత్తున ఎసరు అనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రధానంగా ఏఐ విషయంలో కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి అని అంటున్నారు నిపుణులు.అవును... ఇటీవల కాలంలో ప్రతీ సందేహానికీ సమాధానం కోసం, ప్రతీ సమస్యకూ పరిష్కారం కోసం ఏఐపై ఆధారపడుతున్నవారి సంఖ్య రోజు రోజుకీ పెరిగిపోతుంది. ఈ నేపథ్యంలో ఏఐ మనిషి లాంటిదే అయినా, మనిషి కాదనే స్పష్టతను పెంచుకోవాలని అంటున్నారు నిపుణులు. ఏఐ డాక్టర్ కాదు, లాయర్ కాదు, ఫైనాన్షియల్ ఎక్స్ పర్ట్ కాదు, సైజాలజిస్టూ కాదని మరిచిపోకూడదని సూచిస్తున్నారు.

అది ఎన్ని రకాలుగా ఉపయోగపడినా, మరెన్ని విన్యాసాలు చేసినా.. మనిషికి సాటి రాదని.. మనిషిలా సమయం, సందర్భం చూసుకోలేదని.. భ్రమకు వాస్తవానీ తేడా తెలియదని.. నైతికతనూ అనైతికతనూ వేరు చేయడం చేతకాదని గ్రహించాలని.. అందువల్ల చాట్ జీపీటీ, జెమినీ, గ్రాక్, పర్ ప్లెక్సిటీ లాంటి ఏఐ టూల్స్ ను ఉపయోగిస్తున్నప్పుడు ఈ విషయాలన్నీ దృష్టిలో ఉంచుకోవాలని సూచిస్తున్నారు.లి

ప్రధానంగా ఇటీవల కాలంలో వైద్యం విషయంలో ఏ చిన్న సమస్య వచ్చినా ఏఐని సలహా కోరుతున్నారు చాలా మంది. దాన్నివల్ల సమస్య పరిష్కారం కాదు సరికదా పెరిగి పెద్దదైన తర్వాత మళ్లీ వైద్యుని వద్దకు వెళ్తే.. ఈ మందులు ఏఐ రిఫర్ చేసిందని చెబుతున్నారు. మరికొంతమంది డాక్టర్ దగ్గరికి వెళ్లొచ్చాక కూడా, సెకండ్ ఒపీనియన్ కోసం ఏఐని ఆశ్రయిస్తుండటం గమనార్హం. ఈ రెండూ ప్రమాదకరమైన అలవాట్లే అని అంటున్నారు నిపుణులు. ఇదే క్రమంలో శారీరక సమస్యలతో పాటు మానసిక సమస్యల విషయంలోనూ చాలా మంది ఏఐపై ఆధారపడుతున్నారు.. సలహాలు తీసుకుంటున్నారు. దీనివల్ల ఆత్మహత్యలు చేసుకున్నవారి లెక్క పెరుగుతుందని అంటున్నారు. వాస్తవానికి మానసిక వైద్యం చాలా సున్నితమైన వ్యవహారం.. ఇది పూర్తిగా ఉద్వేగాలతో ముడిపడినది. అయితే... ఏఐ మనిషి భావోద్వేగాల్ని ఏమాత్రం అర్థం చేసుకోలేదు.

ఈ క్రమంలో ఇటీవల చాలా మంది ఏఐని ఆత్మీయుల్లా భావించడం మొదలుపెడుతున్నారంట. ఇందులో భాగంగా... ఏఐని బాయ్ ఫ్రెండ్ లా ఊహించుకునే అమ్మాయిలూ, గాళ్ ఫ్రెండ్ లా ఆరాధించే అబ్బాయిలూ చాలామందే ఉన్నారని చెబుతున్నారు. దీంతో.. 'చిన్నా', 'పండు', 'బంగారం', 'బుజ్జీ', 'బేబీ' అని ముద్దు పేర్లు పెట్టుకుంటున్న పరిస్థితి. ఈ ధోరణికి 'ఏఐ సైకోసిస్' అని పేరు పెట్టారు పరిశోధకులు.

ఇటీవల కాలంలో నమ్మకస్తులు లేకో, అర్థం చేసుకునేవారు కరువయ్యో గుండె లోతుల్లోని రహస్యాల్ని చెప్పేసుకుని, మనసును తేలిక పరుచుకోడానికి ఏఐ మీదే ఆధారపడుతున్నారు చాలా మంది. ఈ క్రమంలోనే... మీరు కోల్పోతున్న ఆ మానసికమైన మద్దతును మేం అందిస్తామంటూ 'కంపానియన్ స్టార్టప్స్' రంగంలోకి దూకుతున్నాయి.

మొదట్లో ఇదంతా బాగానే అనిపించినా, దీర్ఘకాలంలో తీవ్ర వ్యసనంగా మారిపోతుంది. ఇదే క్రమంలో.. ఏఐ కంపెనీలు త్వరలోనే సెక్స్ చాట్ అప్లికేషన్లనూ తీసుకొస్తున్నాయి. వీటి గోప్యత విషయంలోనూ అనేక సందేహాలు ఉన్నాయి. ఆయా కంపెనీలు మన చర్చల్నీ, సంభాషణల్నీ భద్రంగా దాచుకుంటున్నాయి. ఒక్కసారి ఎంటర్ కొడితే.. మన సమాచారమంతా చేయి దాటిపోతుంది.

ఇందులో భాగంగా... ఫొటో, వీడియో, వాయిస్, పేరు, చిరునామా, ఫోన్ నంబరు... దేని భద్రతకూ భరోసా ఉండదు. దీని తదనంతర పరిణామాలు మరింత తీవ్రంగా ఉండొచ్చు. దీనివల్ల బజారున పడేది అమాయకుల జీవితాలే అని హెచ్చరిస్తున్నారు.

ఇదే క్రమంలో ఆర్థిక లావాదేవీల విషయంలోనూ ఏఐపై ఆధారపడకూడదని చెబుతున్నారు నిపుణులు. చాలా మంది పెట్టుబడుల విషయంలో ఏఐ ని ఇఫైనాన్షియల్ అడ్వైజర్ గా ఊహించుకుని... ఆర్థిక చరిత్రనంతా దాని చేతిలో పెట్టేస్తున్నారట. దీంతో... ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయినవారి జాబితా పెద్దదిగానే ఉందని అంటున్నారు. ఏఐ ఎట్టిపరిస్థితుల్లోనూ ఫైనాన్షియల్ ఎక్స్ పర్ట్ కాదని గ్రహించాలని సూచిస్తున్నారు. అదేవిధంగా న్యాయ సలహాల విషయంలోనూ ఏఐపై ఆధారపడకూడని అంటున్నారు నిపుణులు. ఇదే సమయంలో... సాధ్యమైనంత వరకూ వృత్తిగతమైన విషయాల్ని ఏఐతో చర్చించకపోవడమే మంచిదని చెబుతున్నారు. న్యాయ సలహాల విషయంలో ఏఐని సంప్రదించే వారికి ఇదొక ప్రధాన హెచ్చరిక అని నిపుణులు చెబుతున్నారు. ఈ విధంగా పైన పేర్కొన్న ఐదు అంశాల్లోనూ ఏఐతో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు!

# మృతుడు శివశంకర్ పై కేసు.. ఫిర్యాదు చేసిన ఎర్రిస్వామి!



కర్నూలు జిల్లాలో జరిగిన వేమూరి కావేరి ఘోర బస్సు ప్రమాదం కేసులో పలు కీలక పరిణామలు చోటు చేసుకుంటున్నాయి. ఈ క్రమమలో ఇప్పటికే బైకర్ శివశంకర్ మద్యం మత్తులో వేగంగా బైక్ నడిపి, డివైడర్ ను తాకి పడి చనిపోయాడని.. రోడ్డుపై పడి ఉన్న ఆ బైక్ పై బస్సు ఎక్కించడం వల్ల రాపిడి జరిగి అగ్నిప్రమాదం జరిగిందని చెబుతోన్న వేళ.. మరో కీలక పరిణామం చోటు చేసుకుంది.అవును... హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరీ కావేరీ బస్సు కర్నూలులో ఘోర అగ్నిప్రమాదానికి గురైన ఘటనలో 19 మంది సజీవదహనమైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదానికి ప్రాథమిక కారణం.. బస్సు బైక్ ను ఢీకొట్టడమేనని చెబుతోండగా.. ఆ బైక్ రోడ్డుపై పడటానికి కారణం అయిన శివశంకర్ పై తాజాగా కేసు నమోదైంది.వివరాల్లోకి వెళ్తే... కర్నూలు ప్రమాద ఘటనలో మరణించిన బైకర్ శివశంకర్ పై అతని స్నేహితుడు ఎర్రిస్వామి ఉలిందకొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. శివశంకర్ నిర్లక్ష్యం వల్లే బైక్ జాతీయ రహదారిపై డివైడర్ ను ఢీకొట్టినట్లు ఎర్రిస్వామి తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా... బైక్ డివైడర్ ను ఢీకొట్టడంతో ఇద్దరం పడిపోయామని.. ఈ క్రమంలో శివశంకర్ ఘటనాస్థలిలోనే మృతి చెందాడని.. మృతదేహాన్ని పక్కకు తీసేందుకు యత్నించగా ఇంతలో తమ బైక్ ను ఓ వాహనం ఢీకొట్టిందని.. అనంతరం వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు బైక్ ను లాక్కెళ్లిందని.. దీంతో బస్సులో మంటలు చెలరేగి ప్రమాదం జరిగిందని ఎర్రిస్వామి వివరించాడు.

**బైక్ డివైడర్ ను ఢీకొన్న ప్రాంతం పరిశీలన!:**

కర్నూలు నగర శివారులో బస్సు ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పోలీసు శాఖ ఉన్నతాధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా... కాలిపోయిన బస్సును చూసిన అనంతరం బైక్ మొదట డివైడర్ ను ఢీకొన్న ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రమాదం ఎలా జరిగిందో ఓ అంచనాకు వచ్చేందుకు ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశారు.మరోవైపు కర్నూలు ఫోరెన్సిక్ వైద్య నిపుణులు 19 మృతదేహాల నుంచి సేకరించిన నమూనాలను మంగళగిరి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీలో శనివారం అప్పగించారు. మృతుల్లో బిహార్ కు చెందిన అమృతకుమార్, ఒడిశాకు చెందిన దీపక్ కుమార్ రక్త సంబంధీకులు మంగళగిరికి చేరుకొని రక్త నమూనాలు ఇచ్చారు. సోమవారానికల్లా డీఎన్ఏ నివేదికలు వచ్చే అవకాశముందని అంటున్నారు.

# చిన్న తప్పు.. నెల తర్వాత మరణం.. గుండెలను పిండేసే ఘటన..

తల్లిదండ్రులు అంటే తమ పిల్లలను క్రమశిక్షణ పెట్టాలి. ఇది సమాజానికి మేలు చేస్తుంది. కానీ అది ఎంత వరకు అన్న అవగాహన చాలా మందిలో కనిపించదు. కొందరు పిల్లలు తల్లిదండ్రులు కొడతారన్న భయంతో జీవితం మీదకు వచ్చే ఇబ్బందులను కూడా చెప్పుకోరు. ఇందులో లింగ భేదం ఉండదు. చిన్నారి అమ్మాయి అయినా..

అబ్బాయి అయినా.. ఒకటే. మనం సాధారణంగా వింటూనే ఉంటాం.. ఆడ పిల్లలు వారిపై జరిగే లైంగికదాడులను ఇంట్లో చెప్తే కొడతారని భయంతో చెప్పరు. దీంతో మానసికంగా కుంగిపోతారు. ఇక అబ్బాయిలు కూడా భయట జరిగే కొన్ని కొన్ని విషయాలు తల్లిదండ్రుల వద్ద దాస్తుంటారు. చిన్నారులను భయంలో పెట్టడం మంచిదా..? చెడ్డదా..? అన్న ప్రశ్న ఈ కథ మనకు చెప్తుంది. పిల్లలతో కలిసి ఉండండి.. వారితో కలిసి పిల్లల్లా మారండి అప్పుడే వారికి జరిగిన ప్రతి విషయం మీతో చెప్తారని చిల్డ్రన్స్ సైకాలజిస్టులు చెప్తున్నారు. అయినా తల్లిదండ్రుల్లో మార్పులు రావడం లేదు. నిరక్షరాస్యులైన తల్లిదండ్రుల వద్ద నానమ్మలు, తాతయ్యలు ఉంటారు. కానీ అక్షరాస్యులైన న్యూక్లియర్ ఫ్యామిలీలో ఎవరు ఉంటారు..? పిల్లలను ఎవరు అర్థం చేసుకుంటారు. అభం శుభం తెలియని ఒక చిన్నారి కేవలం భయంతో ఒక విషయాన్ని దాటి చివరికి లోకం విడిచి పెట్టింది. ఈ కథ తల్లిదండ్రులకు గుణపాఠం అనే చెప్పాలి.

**చిన్నారి ప్రాణం తీసిన భయం..**

నిజామాబాద్ జిల్లా, బాల్కొండలో చోటుచేసుకున్న ఈ ఘటన ఒక చిన్నారి ప్రాణం మాత్రమే కాదు.. సమాజపు అవగాహన లోపాన్ని గుర్తు చేస్తుంది. గ్రామానికి చెందిన లక్షణ(10)ను నెల క్రితం వీధి కుక్క గీరింది. ఆ సమయంలో ఆమె తలకు చిన్నపాటి గాయమైంది. కానీ తల్లిదండ్రులు తిడతారన్న భయంతో ఆమె విషయాన్ని దాచి పెట్టింది. మొదట చిన్న గాయం అనుకొని తట్టుకుంది. కాలం గడుస్తున్నా కొద్దీ ఆ గాయం విషమంగా మారింది. కరిచిన కుక్కకు రేబిస్ ఉన్నట్టు తెలిసినప్పుడు అప్పటికే ఆలస్యమైంది. మూడు రోజుల క్రితం చిన్నారి ప్రవర్తనలో మార్పులు కనిపించాయి. వింతగా మాట్లాడడం, కుక్కలా అరవడం.. నీరు చూసి భయపడటం వంటి రేబిస్ లక్షణాలు స్పష్టంగా కనిపించాయి. వెంటనే హాస్పిటల్ కు తీసుకువెళ్లగా.. అది రేబిస్ అని వైద్యులు నిర్ధారించారు. కానీ అప్పటికే వ్యాధి ముదిరింది. చివరికి ఆ చిన్నారి తల్లిదండ్రుల కళ్ల ముందే ప్రాణం విడిచింది.

**తల్లిదండ్రుల లోపం కూడా కారణమా..?**

ఇది వార్త విన్నవారిలో దుఃఖం మాత్రమే కాదు.. ఆవేదన కూడా కలిగిస్తోంది. ఎందుకంటే రేబిస్ వ్యాధికి సంబంధించి మంచి మందులు ఉన్నాయి. కుక్క కరిచిన వెంటనే రేబిస్ వ్యాక్సిన్ వేయిస్తే ప్రాణం కాపాడుకోవచ్చు ఇది వైద్యులు పదేపదే చెబుతున్న సత్యం. కానీ చిన్నారి తల్లిదండ్రులకు చెప్పకపోవడంతో వ్యాధి ముదిరి ప్రాణం కోల్పోయింది. కుక్క, పిల్లి, కోతి, గాడిద వంటి జంతువుల కాట్లు లేదా గీతలను వెంటనే గాయం నీటితో కడిగి, సబ్బుతో శుభ్రపరిచి, సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో రేబిస్ వ్యాక్సిన్ వేయించాలి. మొదటి 24 గంటల్లో టీకా వేయిస్తే వంద శాతం ప్రాణం రక్షించవచ్చు. కానీ నిజామాబాద్‌లో జరిగిన లక్షణ ఘటన ఆ సత్యాన్ని మళ్లీ మన కళ్ల ముందు ఉంచింది. సమాచారం లేకపోవడం, భయం, నిర్లక్ష్యం కలగలిపితే ఎంత దారుణంగా మారుతుందన్నది తెలిసింది. ఇలాంటి ప్రమాదాల గురించి చిన్నారుల్లో అవగాహన కల్పించాలి. గాయపడితే భయపడి దాచిపెట్టకుండా మన ఇళ్లలో వాతావరణం ఉందా..? అని చూసుకోవాలి. ఇది కేవలం వైద్యం గురించి అవగాహన లోపం కాదు. అది కుటుంబం పిల్లలతో అన్ని విషయాలు పంచుకోకపోవడం పిల్లలకు చిన్న నాటి నుంచి 'ఏమైనా జరిగితే వెంటనే చెప్పాలి' అనే నమ్మకం కలిగించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే.

**భారత్ లో ఏటా పెరుగుతున్న రేబిస్ మరణాలు..**

రేబిస్ భారత్‌లో ప్రతి ఏటా వేలాది మంది ప్రాణాలు తీస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం.. ప్రపంచ వ్యాప్తంగా రేబిస్ కేసుల్లో సగం భారతదేశం నుంచే నమోదవుతున్నాయి. ఇది మన ఆరోగ్య వ్యవస్థలోనే కాకుండా, సామాజిక ఆలోచనలో కూడా ఉన్న లోటును చూపిస్తోంది. చిన్నారి లక్షణ మరణం మన కళ్ల ముందే ఒక నిజాన్ని ఉంచింది. ఒక టీకా, ఒక మాట, ఒక జాగ్రత్త జీవితం కాపాడగలదు. కానీ మనం వీటిని విస్మరిస్తున్నాం..

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# 'సి' రామ రక్ష

శక్తిమంతమైన సూక్ష్మపోషకాల్లో విటమిన్ సి ఒకటి. ఇది శరీరంలో రకరకాల పనుల్లో పాలు పంచుకుంటుంది. చర్మం, కందర బంధనాలు, రక్తనాళాలు ఆరోగ్యంగా ఉండటానికి అత్యవసరమైన కొలాజెన్ ప్రొటీన్ తయారీ.. గాయాలు, గాయాలతో తలెత్తే మచ్చలు మానటం.. ఎముకలు, మృదులాస్థి, దంతాల బలోపేతం.. శాకాహారం నుంచి ఐరన్ శోషణ వంటివన్నీ దీని చలవే. ఇంతటి మహా పోషకం కాబట్టే ఆరోగ్య సంరక్షణలో దీనికి అంత ప్రాధాన్యం. దీనిపై అపోహలకూ కొదవలేదు. మాత్రల రూపంలో పెద్దమొత్తంలో తీసుకోవాలని భావించేవారు ఎందరో. ఇందులో నిజమెంత?

మన శరీరం విటమిన్ సి తయారు చేసుకోలేదు. ఆహారం ద్వారానే తీసుకోవాల్సి ఉంటుంది. రోజుకు ఎంత అవసరమనేది వయసు, లింగ భేదం, జీవిత దశలను బట్టి ఆధారపడి ఉంటుంది. వ్యక్తుల ఆరోగ్య పరిస్థితులు, జీవనశైలి వంటి వాటిని బట్టి కొందరికి ఎక్కువ, తక్కువ అవసరమవ్వచ్చు.

పెద్దవారిలో (19 ఏళ్లు పైబడిన) మగవారికి 90 ఎంజీ, ఆడవారికి 75 ఎంజీ, గర్భిణులకు 85 ఎంజీ, పాలిచ్చే తల్లులకు 120 ఎంజీ అవసరం.

(పొగతాగేవారైతే మామూలు వాళ్ల కన్నా 35 ఎంజీ అదనంగా తీసుకోవాలి)

ఇలా మేలు చేస్తుంది

సహజ రక్షణ వ్యవస్థలను మెరుగు పరచటం ద్వారా రోగనిరోధక వ్యవస్థ బలోపేతం కావటానికి.. అది సక్రమంగా, సమర్థంగా పనిచేయటంలో విటమిన్ సి కీలక పాత్ర పోషిస్తుంది.

నాడీ కణాల మధ్య సమాచార ప్రసారానికి తోడ్పడే సమాచార వాహకాల తయారీకీ సాయం చేస్తుంది.

కొందరికి వయసు మీద పడుతున్నకొద్దీ కంట్లోని మాక్యులా క్షీణిస్తుంటుంది (ఏఎండీ). ఆహార రూపంలో విటమిన్ సి తీసుంటే ఇది ముదిరే వేగం తగ్గుతున్నట్టు తేలింది. పెద్దమొత్తంలో విటమిన్ సితో శుక్లాల ముప్పు తగ్గుతున్నట్టు బయటపడింది గానీ మాత్రలతో మిశ్రమ ఫలితాలే కనిపించాయి.

విటమిన్ సి అత్యంత శక్తిమంతమైన యాంటీఆక్సిడెంట్ కూడా. విచ్చలవిడిగా సంచరిస్తూ కణాలు, కణజాలాలను దెబ్బతీసే విశృంఖల కణాలనూ నిలువరిస్తుంది. ఇలా క్యాన్సర్ల ముప్పు తగ్గటానికీ తోడ్పడుతుంది. అలాగని మాత్రలు వేసుకుంటే చాలనుకుంటున్నారేమో. ఒక్క విటమిన్ సి మాత్రలతో అంత ఉపయోగమేమీ ఉండదు.

### అతిగా తీసుకోవద్దు

సాధారణంగా విటమిన్ సి సురక్షితమైందే. కానీ అతిగా.. అంటే రోజుకు 2,000 ఎంజీ కన్నా ఎక్కువగా తీసుకుంటే శరీరం శోషించుకోలేదు. ఫలితంగా విరేచనాలు, వికారం, కడుపు నొప్పి వంటి దుష్ప్రభావాలు తలెత్తొచ్చు. అరుదుగా.. ముఖ్యంగా కిడ్నీ జబ్బులతో బాధపడేవారికి కిడ్నీ రాళ్లు ఏర్పడొచ్చు. గర్భిణులు మరీ ఎక్కువగా తీసుకుంటే పుట్టిన తర్వాత పిల్లల్లో విటమిన్ సి మోతాదుల మీద ప్రభావం చూపొచ్చు.

### అపోహలు వద్దు

విటమిన్ సి జలుబును నివారిస్తుందని, ఒకవేళ జలుబైనా త్వరగా తగ్గేలా చేస్తుందని చాలామంది భావిస్తుంటారు. కానీ ఇదేమంత నిజం కాదని పరిశోధనలు సూచిస్తున్నాయి. తరచూ విటమిన్ సి తీసుకోవటం వల్ల జలుబు వచ్చే అవకాశాలు తగ్గుతున్న దాఖలాలు కనిపించలేదు. జలుబుతో బాధపడే రోజులను, తీవ్రతను కొంతవరకు తగ్గిస్తున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అందువల్ల జలుబు నివారణకు ప్రత్యేకించి విటమిన్ సి మాత్రలు వాడాల్సిన పనేమీ లేదు. ఆహారం ద్వారా తగినంత లభించేలా చూసుకుంటే చాలు.

అధిక రక్తపోటు, గుండెజబ్బును విటమిన్ సి తగ్గిస్తుందనేది మరికొందరి నమ్మకం. విటమిన్ సి, గుండె ఆరోగ్యం మధ్య సంబంధం ఉంటున్నట్టు స్పష్టంగా బయటపడలేదు. దీన్ని పెద్దమొత్తంలో.. ముఖ్యంగా పండ్లు, కూరగాయల ద్వారా తీసుకుంటే గుండె జబ్బు, పక్షవాతం ముప్పు తగ్గుతున్నట్టు కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. విటమిన్ సిలోని యాంటీఆక్సిడెంట్ గుణాలే దీనికి కారణం. అయితే గుండెజబ్బు తగ్గటం, నివారణలో విటమిన్ సి మాత్రలతో పెద్దగా ప్రయోజనాలు కనిపించటం లేదని ప్రయోగ పరీక్షలు చెబుతున్నాయి.

### వీటిల్లో దండిగా

గోబీపువ్వు, బ్రోకలీ, పచ్చి మిరప, క్యాప్సికం, క్యాబేజీ, బంగాళాదుంప, చిలగడ దుంప, టమోటా, పాలకూర, నిమ్మకాయ, ఉసిరి వంటి వాటిల్లో విటమిన్ సి దండిగా ఉంటుంది. పండ్ల విషయానికి వస్తే బత్తాయి, నారింజ, జామ, మామిడి, బొప్పాయి, పుచ్చకాయ, కివీ వంటి వాటిల్లో బాగా లభిస్తుంది.

కూరగాయలను వండితే.. ముఖ్యంగా నీటిలో మరిగిస్తే విటమిన్ సి మోతాదులు తగ్గుతాయి. అందువల్ల ఆవిరి మీద గానీ మైక్రోవేవ్ ఓవెన్‌లో గానీ ఉడికించటం మంచిది.

మరీ ఎక్కువకాలం నిల్వ ఉంచినా, వెలుతురు సోకినా విటమిన్ సి క్షీణించే అవకాశముంది.

# ఆయుష్షు మూలం మనసులోనే



దీర్ఘాయువు రహస్యం మనసులోనే దాగుందా? 115 ఏళ్ల వయసుతో ప్రపంచంలోనే అతి ఎక్కువకాలం జీవించి ఉన్న మహిళగా రికార్డు సృష్టించిన ఎథెల్ కేటర్‌హ్యామ్ ఇదే సూచిస్తున్నారు. వాదించక పోవటం.. ఎదుటివారు చెప్పింది విన్నా నచ్చింది చేయటమే తన దీర్ఘాయువు సూత్రమన్నది ఆమె నమ్మకం. ఇది మామూలు విషయంగా అనిపించినా ఇందులో ప్రశాంతత, ఆత్మ గౌరవం ధ్వనిస్తుండటం గమనార్హం. భావోద్వేగాల అదుపుతోనే ఇది సాధ్యం. దీనికీ దీర్ఘాయుష్షుకూ సంబంధం ఉంటుండటం మరింత విశేషం.

శారీరకంగా జబ్బులు లేకపోవటమే కాదు. మానసికంగానూ బాగుంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్టు. అప్పుడే చురుకుగా, హాయిగా జీవితాన్ని ఆస్వాదించగలం. కుటుంబ, సామాజిక సంబంధాలతో ఉన్నతిని సాధించగలం. ఇక్కడే భావోద్వేగాలను అదుపులో పెట్టుకునే నైపుణ్యం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. రోజూ మనకు ఎన్నో భావాలు కలుగుతుంటాయి. అవి అంతటితోనే ఆగిపోవు. ఉద్వేగాలనూ కలిగిస్తాయి. అన్నిసార్లూ ఇవి సానుకూలంగానే ఉండకపోవచ్చు. ప్రతికూల భావోద్వేగాలూ మనసును అతలాకుతలం చేస్తుండొచ్చు. ఉదాహరణకు- పరీక్షలో ఫెయిల్ అయ్యారనుకోండి. లేదూ కోరుకున్న ఉద్యోగం దొరక లేదనుకోండి. మనసంతా విచారంతో నిండిపోతుంది. కొందరు దీన్ని తేలికగా తీసుకోవచ్చు. అంతటితోనే ముగింపు పలకొచ్చు. కొందరు విపరీతంగా స్పందించొచ్చు. నిరాశా నిస్పృహలకు లోనుకావొచ్చు. ఇలాంటి ప్రతికూల భావాలను, వీటికి స్పందించే తీరును సమన్వయం చేసుకోవటమే భావోద్వేగ నైపుణ్యం. అంటే భావాలను అర్థం చేసుకొని, వాటిని సమర్థంగా అదుపులో ఉంచుకోవటమన్నమాట. స్వీయ చైతన్యం కలిగుండటం, జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కొనే సామర్థ్యమూ దీనిలోని భాగమే. ఇది మానసిక ఆరోగ్యం మీదే కాదు, శారీరక ఆరోగ్యం మీదా ప్రభావం చూపుతుంది.

### ఆయుర్దాయానికి దన్ను ఇలా..

మనం ఆయుష్షును చాలావరకూ శారీరక ఆరోగ్యంతోనే ముడిపెట్టి చూస్తుంటాం. కానీ మానసిక ఆరోగ్యమూ గణనీయ పాత్ర పోషిస్తుంది. మానసికంగా బాగున్నవారు మరింత ఎక్కువ కాలం.. హాయిగా జీవించే అవకాశమున్నట్టు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఇందులో భావోద్వేగాలను అదుపులో పెట్టుకునే నైపుణ్యం అడుగడుగునా సాయం చేస్తుంది. ఇంతకీ ఇదెలా ఆయుష్షును పెంచుతుంది?

**ఒత్తిడి దూరం:** భావోద్వేగాల అదుపుతో కార్టిజోల్ వంటి ఒత్తిడి హార్మోన్ల మోతాదులు, ప్రభావాలు తగ్గుతాయి. ఫలితంగా కుంగుబాటు, ఆందోళన, భయాల వంటివీ తగ్గుముఖం పడతాయి. ఇది గుండె, మెదడు వంటి కీలక అవయవాలకూ మేలు చేస్తుంది. తరచూ కుంగుబాటు వంటి వాటికి గురయ్యేవారికి గుండెపోటు, పక్షవాతం ముప్పులు 6 రెట్లు ఎక్కువ. భావోద్వేగాల అదుపుతో వీటి ముప్పు తగ్గుతుంది. పరోక్షంగా ఆయుర్దాయమూ పెరుగుతుంది.

**రోగనిరోధక బలం:** మానసిక దృఢత్వంతో రోగనిరోధక వ్యవస్థ కూడా మెరుగవుతుంది. వీరిలో యాంటీబాడీలను తయారుచేసే టి కణాల వంటివి చురుకుగా పనిచేస్తాయి. అందువల్ల బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్ల ముప్పు తక్కువ. ఇన్‌ఫెక్షన్లు దాడిచేసినా సమర్థంగా ఎదుర్కోగలుగుతారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నవారు జబ్బుల నుంచి 1.14 రెట్లు ఎక్కువ వేగంగా కోలుకుంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

**వాపు ప్రక్రియ తగ్గుముఖం:** కణ అంతర్గత వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) తగ్గటం మరో ముఖ్య విషయం. దీంతో మధుమేహం, అల్జీమర్స్, క్యాన్సర్ల వంటి జబ్బులు వచ్చే అవకాశమూ తగ్గుతుంది.

**జీవనశైలి:** మానసికంగా బాగున్నవారు వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం వంటి మంచి జీవనశైలిని పాటిస్తుంటారు. ఇది మొత్తంగా ఆరోగ్యాన్నీ మెరుగు పరుస్తుంది.

**సర్దుబాటు సామర్థ్యం:** భావోద్వేగ నైపుణ్యం మూలంగా ఇతరులతో సర్దుకుపోయే స్వభావమూ మెరుగవుతుంది. దీంతో ఇంటా బయటా కలివిడితనం ఇనుమడిస్తుంది. కుటుంబ, స్నేహ సంబంధాలూ పెరుగుతాయి. ఉద్యోగ, వృత్తి, వ్యాపారాల్లో రాణించటంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తారు. ఇవి మరింత మానసిక దృఢత్వానికీ తోడ్పడతాయి. ఇలా ఇదొక సానుకూల వలయంగా ప్రయోజనం కలిగిస్తుందన్నమాట.

### భావోద్వేగ నైపుణ్యాన్ని సాధించేదెలా?

**అవగాహన:** భావోద్వేగాలను గుర్తించటం, అర్థం చేసుకోవటం చాలా ముఖ్యం. అప్పుడే వీటిని అదుపులో ఉంచుకోవటానికి, పైచేయి సాధించటానికి మార్గం సుగమమవుతుంది. ఉదాహరణకు- ఇంతకుముందు ఎవరి మీదైనా కోపాన్ని ప్రదర్శించినప్పుడు ఎలాంటి అనుభవం ఎదురైంది? వాళ్లు ఎలా బాధపడ్డారు? తమకు ఎంత క్షోభ కలిగింది? అనేవి అవగతమైతే ముున్ముందు భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవటానికి వీలుంటుంది.

**దయ, కరుణ:** మన చేతుల్లో లేనివాటికి చింతిస్తే ప్రయోజనం లేదు. దీంతో భావోద్వేగాలు అదుపు తప్పుతాయి. కాబట్టి తమను తాము దయతో చూసుకోవటం, బలాలు, బలహీనతలను గుర్తించటం.. తమను తాము క్షమించుకోవటం సాధన చేయాలి.

**అన్యోన్య అనుబంధాలు:** ఇవి ఒడుదొడుకుల్లో తమకు ఒకరు తోడున్నారనే భరోసా ఇస్తాయి. ధైర్యంగా ముందుకు సాగేలా ప్రోత్సహిస్తాయి. మానసిక సమతుల్యత చేకూరుస్తాయి. భావోద్వేగాలను నియంత్రించుకునే సామర్థ్యమూ అబ్బుతుంది.

**లక్ష్య సాధన:** జీవితంలో ఏదో ఒక ఆశయం, లక్ష్యం పెట్టుకోవటం.. దాన్ని సాధించటానికి ప్రయత్నిస్తుంటే తృప్తి కలుగుతుంది. పెద్ద పెద్ద లక్ష్యాలే కానక్కర్లేదు. చిన్నవైనా సరే. వీటిని క్రమంగా సాధిస్తుంటే ఆత్మ విశ్వాసం, నిబ్బరం ఇనుమడిస్తాయి.

**ధ్యానం:** గాఢంగా, లయబద్ధంగా శ్వాస తీసుకుంటూ చేసే ప్రాణాయామం, మనసు మీద దృష్టిని నిలిపే ధ్యానం ఎంతో మేలు చేస్తాయి. ఇవి ప్రతికూల ఆలోచనల నుంచి మనసును మళ్లించి సానుకూల భావాలు పెంపొందేలా చేస్తాయి.

**డైరీ రాయటం:** తాము ఎదుర్కొన్న ఘటనలను డైరీలో రాసుకుంటే ఎప్పుడెలా ప్రవర్తించామో అర్థం చేసుకోవటానికి తోడ్పడుతుంది. అసమంజసంగా స్పందించటాన్ని తెలుసుకోవటానికి, మున్ముందు అలా ప్రవర్తించకుండా ఉండటానికి దోహదం చేస్తుంది.

**సృజనాత్మక కళలు:** సంగీతం, చిత్ర లేఖనం, చేత్తో బొమ్మలు చేయటం వంటి సృజనాత్మక కళలు మనసులోని భావాలను బయటకు వెల్లడించటానికి, భారం తగ్గటానికి తోడ్పడతాయి. ప్రతికూల భావోద్వేగాలు క్రమంగా సానుకూలంగా మారతాయి.

**సమయ పాలన:** పనులను ఆయా వేళల ప్రకారం చేయటం, సమయాన్ని సమర్థంగా వినియోగించుకోవటం మరో మంచి పద్ధతి. ఇది అనవసరంగా ఆదుర్దా పడకుండా, భావోద్వేగాలు గతి తప్పకుండా చూసుకోవటానికి తోడ్పడుతుంది.

**ఓపెన్ మైండ్:** అవతలివారి కోణాన్ని వినటం వల్ల అభిప్రాయ భేదాలను గుర్తించటానికి వీలవుతుంది. భావోద్వేగాలు అదుపు తప్పకుండా చూసుకోవచ్చు. ఎదుటి వ్యక్తికి కనీస గౌరవం ఇవ్వటం ద్వారా వ్యక్తిగత దూషణలకు దిగకుండా చూసుకోవచ్చు.

# ఆహార నిద్ర



నిద్రలేమి రకరకాల జబ్బులకు దారితీస్తుంది. అందువల్ల కంటి నిండా నిద్ర పట్టేలా చూసుకోవటం తప్పనిసరి. మరి మంచి నిద్ర కావాలంటే? ఆహార అలవాట్లను మార్చుకొని చూడండి. అవును, మన ఆహార అలవాట్లు.. తినే తిండిలోని పోషకాలు, కొవ్వులు, చక్కెర, పీచు వంటివన్నీ నిద్ర తీరుతెన్నుల్లో పాలు పంచుకుంటాయి మరి. కొందరు పడుకోగానే వెంటనే నిద్రలోకి జారుకుంటారు. కొందరికి ఎంత ప్రయత్నించినా ఒక పట్టాన నిద్ర పట్టదు. కొందరు చిన్న అలికిడికే మేల్కొంటే మరికొందరు పెద్ద చప్పుళ్లయినా గాఢంగా నిద్రపోతుంటారు. నిద్ర విషయంలో రకరకాల అంశాలు పాలు పంచుకుంటాయి. వీటిల్లో ఆహార అలవాట్లూ ఒకటి. పడుకునే ముందు కడుపు నిండా తినటం వంటివి నిద్రకు భంగం కలిగిస్తే.. అరటిపండు తింటే కమ్మటి నిద్రకు దోహదం చేస్తుంది. అలాంటి కొన్ని జాగ్రత్తలు ఇవిగో..

### సాయంత్రం వేళ కెఫీన్‌కు దూరం

మగతను వదిలించుకోవటానికో, ఉత్సాహంగా ఉండటానికో చాలామంది కాఫీ, టీ తాగేస్తూనే ఉంటారు. కానీ, వీటిల్లోని కెఫీన్ నిద్ర మీద ప్రభావం చూపుతుందనే విషయం మీకు తెలుసా? అడినోసిన్ అనే రసాయనాన్ని అడ్డుకోవటం ద్వారా కెఫీన్ అప్రమత్తంగా ఉండేలా చూస్తుంది. అసలు విషయం ఏంటంటే పగటిపూట ఒంట్లో పేరుకుపోయే అడినోసిన్ రాత్రిపూట నిద్ర వచ్చేలా చేస్తుంది. కెఫీన్ దీన్ని అడ్డుకోవటం వల్ల రాత్రి నిద్ర పట్టటం కష్టమవుతుంది. కెఫీన్ ప్రభావం సుమారు ఆరు గంటల వరకూ ఉంటుంది. అంటే సాయంత్రం 5 గంటలకు కాఫీ, టీ తాగితే దాని ప్రభావం రాత్రి 11 గంటల వరకు ఉంటుందన్నమాట. ఇది రాత్రి నిద్ర తగ్గేలా చేస్తుంది. పడుకోవటానికి ఆరు గంటల ముందు 400 మి.గ్రా. కెఫీన్ తీసుకున్నవారిలో మొత్తంగా గంట నిద్ర తగ్గుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

కాబట్టి నిద్ర పట్టక సతమతమయ్యేవారు సాయంత్రం వేళల్లో కెఫీన్‌తో కూడని టీ, కాఫీ, కూల్‌డ్రింకుల వంటివి తాగకపోవటం మంచిది.

### ట్రిప్టోఫాన్ వరం

కంటి నిండా నిద్ర పట్టటానికి ట్రిప్టోఫాన్ బాగా ఉపయోగపడుతుంది. ఇదొక అమైనో ఆమ్లం. ఆహారం నుంచి లభించే ఇది మెదడులో సెరటోనిన్, మెలటోనిన్‌గా మారుతుంది. ఈ రసాయనాలు నిద్రలో కీలక పాత్ర పోషిస్తాయి. త్వరగా నిద్ర పట్టడానికే కాకుండా రాత్రంతా గాఢంగా నిద్రపోవటానికీ మెలటోనిన్ తోడ్పడుతుంది. మనకు ఆనందం, సంతోషం కలగటానికి దోహదం చేసే సెరటోనిన్ నిద్ర-మెలకువల తీరునూ నియంత్రిస్తుంది.

అరటిపండు, బాదం, జీడిపప్పు, పిస్తా, బార్లీ, దంపుడు బియ్యం, చియా గింజలు, పప్పులు, గుమ్మడి విత్తనాలు, సాల్మన్ చేపలు, టోఫు, అక్రోట్లు, పాలు, పెరుగు, గుడ్డు తెల్లసొన వంటి వాటి నుంచి ట్రిప్టోఫాన్ దండిగా లభిస్తుంది. అలాగని ఇవి వెంటనే నిద్ర ముంచుకొచ్చేలా చేస్తాయని కాదు. వీటిని ఆహారంలో ఒక భాగం చేసుకుంటే క్రమంగా మంచి ఫలితం కనిపిస్తుందన్న మాట.

### పండ్లు, కూరగాయల మేలు

నిద్ర బాగా పట్టేలా చూసుకునే మార్గాల్లో ఒకటి పండ్లు, కూరగాయలు మరింత ఎక్కువగా తినటం. వీటిల్లో సెరటోనిన్, మెలటోనిన్‌తో పాటు మెగ్నీషియం, విటమిన్ బి6, ఫోలేట్ వంటి సూక్ష్మ పోషకాలూ దండిగా ఉంటాయి. ఇవన్నీ నిద్ర బాగా పట్టటానికి తోడ్పడేవే. వీటితో పీచు కూడా దండిగా లభిస్తుంది. అధిక పీచుతో కూడిన ఆహారం తీసుకునేవారు మరింత గాఢంగా నిద్ర పోతున్నట్టూ పరిశోధనలు చెబుతున్నాయి. బాగా శుద్ధి చేసిన పిండి పదార్థాలు, చక్కెరలు తీసుకున్న స్త్రీలు నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నట్టు వెల్లడైంది. అందువల్ల ఆహార ఉత్పత్తులు, తీపి పదార్థాలు, పానీయాలకు బదులు ఇలాంటి సహజ పదార్థాలు తీసుకోవటం మంచిది.


అరటిపండ్లు, చెర్రీ, అనాస, పాలకూర, టమోటాల్లో పీచు, సంక్లిష్ట పిండి పదార్థాలు, సెరటోనిన్, మెలటోనిన్, మెగ్నీషియం, విటమిన్ బి6 వంటివి దండిగా ఉంటాయి.

### నిద్రకు ముందు మద్యం వద్దు

కొంతమంది రాత్రిపూట మద్యం తాగితే మంచి నిద్ర పడుతుందని భావిస్తుంటారు. కానీ, దీంతో ముంచుకొచ్చే మత్తు తాత్కాలికమే. మద్యం మొదట్లో మత్తును కలిగించినా ఆ తర్వాత నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. మధ్యలో మెలకువ వచ్చేలా చేస్తుంది. ఇలా గాఢ నిద్రకు భంగం కలిగిస్తుంది. ఒకవేళ అంతగా అలవాటుంటే పడుకోవటానికి ముందు తాగకుండా చూసుకోవాలి. పడుకునే వేళకు శరీరంలోంచి దీని ప్రభావం తొలగిపోయేంత సమయం ఇవ్వాలి. మద్యంతో నిద్ర దెబ్బతింటున్నట్టు ఇప్పటికే గమనిస్తే మోతాదును తగ్గించుకోవటానికైనా ప్రయత్నించాలి. అంటే మద్యం అలవాటును మొత్తంగా మానెయ్యటం సాధ్యం కాకపోతే తాగే సమయం, మోతాదులనైనా మార్చుకోవటం మంచిదన్నమాట.

### కడుపు కాస్త ఖాళీగా..

పడుకునే ముందు కడుపు నిండా తింటే నిద్రకు భంగం కలిగే అవకాశముంది. రాత్రిపూట జీర్ణక్రియ మందగిస్తుంది మరి. పడుకునేముందు ఎక్కువగా తింటే సరిగా జీర్ణం కాదు. తిన్న తర్వాత వెల్లకిలా పడుకోవటం మూలంగా ఛాతీలో మంట, గొంతులోకి ఆమ్లం ఎగదన్నుకు రావటం వంటి సమస్యలూ తలెత్తుతాయి. ఇవీ నిద్రకు ఆటంకం కలిగిస్తాయి. కాబట్టి రాత్రిపూట కడుపు కాస్త ఖాళీగా ఉంచుకోవటం మంచిది. అలాగే తిన్న వెంటనే పడుకోకుండా చూసుకోవాలి. రెండు, మూడు గంటలైనా వ్యవధి ఇవ్వాలి. కాస్త అటూఇటూ తిరగాలి. వీలైనంత వరకూ రాత్రి 8 గంటలలోపు భోజనం చేస్తే మంచిది. తిన్నది కాస్త జీర్ణం అయ్యాక పడుకుంటే నిద్ర బాగా పడుతుంది.



# స్టార్ హీరో కొడుకుతో అనుపమ డేటింగ్.. సమాధానం ఇదేనా?

మలయాళీ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి దాదాపు 10ఏళ్లు కావస్తోంది. ప్రేమమ్ తో కెరీర్ ప్రారంభించిన అనపమ.. ఆ తర్వాత పలు ఇండస్ట్రీలో అవకాశాలు దక్కించుకుంది. ఫలితాలతో సంబంధం లేకుండా అనేక సినిమాల్లో నటించింది. ఆమె అందం, కర్లీ హెయిర్, మోహంలో క్యూట్ నెస్ కు కుర్రకారు ఫిదా అయిపోయారు. తమ క్రష్ లిస్ట్ లో జాయిన్ చేసుకున్నారు.అయితే సెలబ్రిటీలు అన్నాక.. వాళ్లపైనే ఎక్కువ ఫోకస్ ఉంటుంది. ఇక వాళ్ల పర్సనల్ లైఫ్ విషయాలు తెలుసుకునేందుకు అభిమానులు ఎంతగానో ఆరాటపడుతుంటారు. ఈ క్రమంలోనే వాళ్లపై పలు రకాల రూమర్స్ కూడా పుట్టుకొస్తాయి. ముఖ్యంగా అది హీరో అయినా, హీరోయిన్ అయినా వాళ్ల పెళ్లి, లవ్, రిలేషన్ షిప్ గురించే ఎక్కువ ప్రచారం జరుగుతుంటుంది.

దీనికి అనుపమ మినహాయింపేమీ కాదు. గతంలో నుంచే అనుపమ పెళ్లి, రిలేషన్ షిప్ అంటూ అనేకసార్లు ప్రచారం సాగింది. తాజాగా మరోసారి ఈ ప్రచారం జోరందుకుంది. దీనికి కారణం ఆమె ప్రస్తుతం తమిళంలో చేస్తున్న సినిమా. అనుపమ తమిళంలో తాజాగా చేసిన సినిమా బైసన్. ఇందులో అనుపమ హీరోయిన్ కాగా.. చియాన్ విక్రమ్ కుమారుడు ధ్రువ్ విక్రమ్ హీరోగా నటించారు. ఇది లవ్ అండ్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతోంది.కాగా, ఈ సినిమా షూటింగ్ సమయంలో అనుపమ- ధ్రువ్ మధ్య ఫ్రెండ్ షిప్ బాండింగ్ ఏర్పడింది. అప్పట్నుంచి ఇద్దరూ క్లోజ్ గా ఉంటున్నారని, ఈ ఇద్దరూ రిలేషన్ షిప్లో ఉన్నారని ఇండస్ట్రీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇది సోషల్ మీడియాలోనూ వైరల్ గా మారింది. అయితే దీనిపై మీడియా డైరెక్ట్ గా అనుపమనే ప్రశ్నించింది. బైసన్ ప్రమోషన్స్ లో రీసెంట్ గా పాల్గొన్న అనుపమకు డేటింగ్ రూమర్స్ గురించి అడిగారు.ఈ ప్రశ్న నుంచి అనుపమ



తెలివిగా తప్పించుకుంది. దీనికి సమాధానం చెప్పకుండా దాటవేస్తూ.. అందుకు బదులుగా బైసన్ సినిమాలో ధ్రువ్ నటన, డెడికేషన్ గురించి చెబుతూ ప్రశంసలు కురిపించింది. దీంతో అనుపమ తెలివిగా సమాధానం చెప్పిందని కొందరు అనగా.. మరికొందరూ నిజంగా డేటింగ్ లో ఉందా అని ఆరా తీస్తున్నారు. ఏదేమైనా దీని గురించి ఆ ఇద్దరే చెప్పాల్సి ఉంటుంది. అప్పుడే ఓ క్లారిటీ వస్తుంది.

# బోయపాటి తెలివైన ఆట!





### అఘోర పాత్ర..కుంభమేళ ప్రత్యేకత:

ఈ సారి పాన్ ఇండియాలో ఎలాంటి డౌట్ లేకుండా పక్కాగా రిలీజ్ కు రెడీ అవుతున్నారు. అటు నార్త్ ఆడియన్స్ ను డివైన్ తో లాక్ చేస్తూ..ఇటు సౌత్ కం తెలుగు ఆడియన్స్ ను తన మార్క్ మాస్ కంటెంట్ తో లాక్ చేస్తున్నారు. రెండు రకాల పాత్రలను పక్కాగా డిజైన్ చేసుకుని ప్రాజెక్ట్ పట్టాలెక్కించారు బోయపాటి. ఈ విషయంలో బోయపాటి ఎక్కడ తడబడ లేదు. అఘోర పాత్రను తెలివిగా నార్త్ కి కనెక్ట్ చేస్తున్నారు. అందుకే కుంభమేళాలో చాలా సన్నివేశాలు చిత్రీకరించారు. ఉత్తరాదిలో కాశీ నగరంలోనే కీలకమైన సన్నివేశాలు చిత్రీకరించారు.

మాస్ సంచలనం బోయపాటి శ్రీను పాన్ ఇండియాలో %-%స్కంద%-% రిలీజ్ చేయాలనుకున్నారు? కానీ చివరి నిమిషంలో కంటెంట్ పై డౌట్ రావడంతో రీజనల్ మార్కెట్ కే పరిమితం చేసారు. బోయపాటి మార్క్ ఎలివేషన్ పుష్కలంగా ఉన్నా? కంటెంట్ యూనివర్శల్ గా కనెక్ట్ అవుతుందా? లేదా? అన్న సందేహం రావడంతో రిస్క్ తీసుకోలేదు. తాజా ప్రాజెక్ట్ విషయంలో మాత్రం అలాంటి తప్పిదం జరగకుండా పక్కా ప్లాన్ తోనే దిగుతున్నారు. %-%అఖండ%-%కు నార్త్ లో వచ్చిన అనూహ్యమైన క్రేజ్ చేసి %-%అఖండ2%-% విషయంలో తాను తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.

**బాలయ్య సెకెండ్ రోల్ బ్లాస్టే:**

అక్కడ బ్యాక్ డ్రాప్ లో వచ్చేవి అన్ని అఘోర సన్నివేశాలు..హిందుత్వానికి సంబంధించిన కథనే నడుపుతున్నారు.అహ్మదాబాద్ లో కూడా మరికొన్ని సన్నివేశాలు చిత్రీకరించారు.

స్థానికంగా ఆయా ప్రాంతాల్లో ఉండే దేవాలయాలను కూడా షూట్ లో భాగంగా కవర్ చేసారు. ప్రత్యేకించి బాలయ్య అఘోర అవతారానికి సంబంధించి అవసరం మేర చిన్నపాటి సెట్స్ కూడా అక్కడ ఏర్పాటు చేసినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సినిమాలో బాలయ్య సెకెండ్ లీడ్ ఎలా ఉంటుంది? అన్నది బ్లాస్టింగ్ రోర్ టీజర్ తో అర్దమైంది.

రెండు పాత్రలతో అటు..ఇటూ:

ఇది సౌత్ కి కనెక్ట్ అయ్యే రోల్ . ప్రత్యేకించి తెలుగులో బాలయ్య అభిమానులకు ఊపు తెచ్చే పాత్ర ఇదిని క్లారిటీ వచ్చేసింది. బాలయ్య లో మాస్ ఇమేజ్ ని ఎక్కడా తగ్గించకుండా పక్కాగా ఈ పాత్రను డిజైన్ చేసారు. తెలుగు ఆడియన్స్ కు..నందమూరి అభిమానులకు ఈ రోల్ ఈజీగా కనెక్ట్ అవుతుంది. పవర్ ఫుల్ పంచ్ డైలాగ్లు..బాలయ్య మార్క్ మ్యానరిజమ్ అంతా ఈ పాత్రలో హైలైట్ అవుతుంది. మధ్యలో అఘోర పాత్ర కొత్త అనుభూతిని పంచు తుంటుంది. ఈ రెండు పాత్రలను బోయపాటి తెలివిగా రాసి నార్త్-సౌత్ కనెక్ట్ చేసే ప్రయత్నం అన్నది ప్రశం సనీయం.